మనం
అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా
బుధవారం - 25 - సెప్టెంబర్ - 2024 : పేజీలు 8

# లోలూరు గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తా

ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ✦ గ్రామాల అభివృద్ధి చంద్రబాబునాయుడుతోనే సాధ్యం



**గార్లదిన్నె సెప్టెంబర్ 24 మనంన్యూస్ :** దేశానికి పట్టుకొమ్మలైన గ్రామాల అభివృద్ధి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమవుతుందని సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి అన్నారు. సింగనమల మండల పరిధిలోని లోలూరు గ్రామంలో మంగళవారం 100రోజుల్లో

మిగతా8లో

# శ్రీ రామదేవుడి రథానికి నిప్పు

- ✦ రథం దగ్ధం ఘటనపై ముఖ్యమంత్రి సీరియస్
- ✦ అధికారులకు కీలక ఆదేశాలు జారీ
- ✦ నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు
- ✦ ఘటన స్థలంలో నిందితులకు సంబంధించిన విలువైన సంచారం సేకరణ
- ✦ లభ్యమైన సమాచారం, ఆధారాలను బట్టి నిందితులను కోసం గాలింపు చర్యలు
- ✦ జిల్లా ఎస్పీ పి. జగదీష్
- ✦ జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్

**కణేకల్ సెప్టెంబర్ 24 మనం న్యూస్ :** మండలంలోని హనకనహాల్ గ్రామంలో రాముడు హనుమాన్ స్వామి వార్ల ఆలయం వద్ద ఉన్న రథానికి ఎవరో గుర్తు తెలియని దుండగులుసోమవారం అర్ధరాత్రి శ్రీ రామ దేవుడి రథానికి నిప్పు అంటించారు. మంటలను గమనిఒచిన చుట్టుపక్కల ప్రజలు అప్రమత్తమై మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. ఈ ఘటనలో రథం ముందు భాగం దాదాపు అగ్నికి ఆహుతి అయినట్టు గ్రామ గ్రామ ప్రజలు, ఎండోమెటల్ అధికారులు కళ్యాణ్ దుర్గం డిఎస్పి రవిబాబు కు సమాచారం తెలియజేయగా. ఘటన స్థలానికి



మిగతా2లో

# బది"లీలల్లో ఆ..రెడ్డీస్ వ్యూహాలు...!?



- ♦ అస్మదీయులకు కోరినచోట పోస్టింగ్
- ♦ ఈఎన్ సీ కేంద్రంగా ముఖ్య అధికారితో పైసల్ పైరవీలు
- ♦ అనంతనగరంలోని ఓ ఇద్దరు ఇంజనీర్లకు కిలోమీటర్ లోపే పోస్టింగ్
- ♦ దళిత, బలహీన వర్గాలకు నిరాశ జనకం, మొండి చేయి
- ♦ ఇది మున్సిపల్, పబ్లిక్ హెల్త్ డిప్యూటీ ఇంజనీర్ల బదిలీల లోగుట్టు

అనుకున్నది ఒక్కటి అయినది ఒక్కటి బోల్తా కొట్టింది బుల్ బుల్ పిట్ట అనే పాట మనం వినే ఉంటాం.. మున్సిపల్, పబ్లిక్ హెల్త్ ఇంజనీర్లకు సంబంధించిన బది"లీలల గతం మళ్లీ పునరావృతం అయింది. దాదాపు అనంత నగరంలో 13 ఏళ్లకు పైగా తిష్ట వేసి శాసించిన ఆ రెడ్డీస్ ఉన్నతాధికారుల వ్యూహ రచన పాచికై పారింది. ఈఎన్సీ కేంద్రంగా ముఖ్య అధికారితో ( డిప్యూటీ ఈఎన్సీ) చేసిన పైసలు పైరవీలు ఫలించాయి. వారి అనుచరులు అస్మదీయులైన ఆ ఇంజనీర్లందరికీ కోరిన చోట కోరినట్లుగా బదిలీలతో పోస్టింగ్ ఉత్తర్వులు అందించే ఆనందం పొందారు. వీరి ఆనందం ఏ స్థాయికి చేరిందప్ప అంటే దళిత, బలహీన వర్గాలకు చెందిన ఉద్యోగులకు నిరాశ జనకం మొండి చేయి చూపించేలా ఆఖరికి అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ఇచ్చిన రికమండేషన్ లెటర్లు సైతం బుట్ట దాఖలు చేశారని చెప్పక తప్పదు.

మిగతా2లో

**అనంతపురం లీగల్, సెప్టెంబర్ 24 మనంన్యూస్ :** ప్రభుత్వ నియమ నిబంధనలను తుంగలో తొక్కి, మినహాయింపు ఉత్తర్వులను వెసులుబాటుకు పాతరేసి అనంత నగరంలో ఓ ఇద్దరు ఇంజనీర్లకు కిలోమీటర్ లోపే మళ్లీ అనంతనగరంలోనే పోస్టింగ్ ఇప్పించడం చూస్తే ఏ స్థాయిలో పైసల పైరవీలు సాగాయో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. **నగర పాలకలో బదిలీ అయింది వీరే** ఎట్టికెలకు మళ్ళీ సాధారణ బదిలీల్లో భాగంగా నగరపాలకలో పలువురు డిప్యూ టీ ఇంజనీర్లు బదిలీ అయ్యారు వారిలో నగరపాలకసంస్థనుండి రాంప్రసాద్ రెడ్డి తాడి పత్రికి ( ఆయన కోరుకున్న చోటికి ),'చంద్రశేఖర్ కడప, డిశేఖర్ పుట్టపర్తి, రవీంద్ర రెడ్డిఈఎన్‌సీ ఆఫీస్‌కు బదిలీ... **వస్తున్న కొత్త వారు వీరే..** సుబ్బయ్య తాడిపత్రి

# అను"మతులు"లేవ్...!

- ▪ రోడ్డు స్థలాన్ని ఆక్రమించి భారీ నిర్మాణానికి పునాదులు
- ▪ నగరపాలక అన్ని పన్నులకు పంగనామం
- ▪ విఎల్ టి కూడా చెల్లించకున్నా అధికారుల చోద్యం
- ▪ అనధికారిక నిర్మాణాలతో భారీగా రూ, కోట్లలో నష్టపోతున్న ప్రభుత్వం
- ▪ ముఖ్య పాలకుల పేర్లు చెబుతూ ఎక్కడికక్కడ చేతి'వాటలు
- ▪ నామమాత్రపు నోటీసులతో చేతులు దులుపుకుంటున్న ప్లానింగ్ అధికారులు
- ▪ మేయర్, ఎమ్మెల్యే, కమిషనర్ చొరవ చూపాలంటున్న ప్రజానీకం



మిగతా2లో

**అనంతపురం లీగల్,సెప్టెంబర్ 24మనంన్యూస్ :** అనంతపురం నగర పరిధిలో వంకలు, లేఅవుట్ మిగులు స్థలాలు, ఆఖరికి రోడ్లను కూడా ఆక్రమి ంచి యదేచ్చగా అక్రమ నిర్మాణాలు సాగుతున్నాయి. గత ప్రభుత్వంలో మాదిరిగానే ఈ ప్రభుత్వంలో కూడా ఈ అక్రమ నిర్మాణాలపై, నిబంధనల విరుద్ధంగా ఏర్పాటు అవుతున్న నిర్మాణాలపై ముఖ్య ప్రజా ప్రతినిధులు కానీ ఉన్నత అధికారులు కానీ చొరవ చూపక పోవడంతో ప్రభుత్వ ఖజానాకు చేరాల్సిన రూ, కోట్ల సొమ్ము పక్కదారి పడుతుంది. విధి నిర్వహణలో

# పొలం పిలుస్తోంది...ఇది మంచి ప్రభుత్వం

కార్యక్రమాలకు హాజరైన రాష్ట్ర మంత్రి సవితమ్మ,ఎంపీ పార్థసారథి



మిగతా2లో

# వ్యవసాయానికి సాంకేతికతను జోడిస్తున్నాం

✦ ప్రభుత్వం అందించే పథకాలు, సౌకర్యాల గురించి తెలుసుకోవాలి ✦ ప్రతి మంగళ, బుధవారాల్లో అధికారులంతా పొలం బాట పట్టాలి
✦ పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత ✦ కందిపంటకు డ్రోన్ ద్వారా మందు పిచికారిని ప్రారంభించిన సునీత

వ్యవసాయంలో రైతుకు శ్రమ తగ్గించేందుకు సాంకేతికతను అందించే విధంగా ఈ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఆత్మకూరు మండలం ముట్టాల గ్రామంలో ఆమె పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్నారు. ముట్టాల రైతుకు సంబంధించిన కంది పొలంలో డ్రోన్ ద్వారా పురుగుల మందు పిచికారి చేసే విధానాన్ని ఆమె ప్రారంభించారు. డ్రోన్ ద్వారా మందు ఎలా పిచికారి చేస్తుందన్నది సునీత పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వంలో వ్యవసాయం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందన్నారు.

మిగతా2లో



**అనంతపురం, సెప్టెంబర్ 24, మనంన్యూస్ :** కనీసం రైతులకు అవసరమైన పనిముట్లు, డ్రిప్పు, స్ప్రింకర్లు కూడా అందించలేదన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు డ్రిప్, స్ప్రింకర్లు సబ్సిడీపై అందిస్తున్నట్టు వెల్లడించారు. ప్రతి మంగళ, బుధవారాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని..

## పొలం పిలుస్తోంది...ఇది మంచి ప్రభుత్వం




**గోరంట్ల సెప్టెంబర్ 24 మనంన్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం యొక్క వంద రోజుల ఎన్‌డిఏ పాలన – వంద అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అదే విధంగా ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమంలో భాగంగా మంగళవారం గోరంట్ల మండలం బూదిలి పంచాయతీ పాపిరెడ్డిపల్లి గ్రామంలో రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ హిందూపురం పార్లమెంట్ యం పి.బి కె పార్ధసారథి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు ఎన్డీఏ ప్రభుత్వం ఈ వంద రోజుల్లో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. అదేవిధంగా బూదిలి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి సవితమ్మ, ఎంపీ పార్ధసారథి మండల టిడిపి నాయకులు, మండల పలు శాఖల అధికారులతో కలిసి పాల్గొన్నారు



## వ్యవసాయానికి సాంకేతికతను జోడిస్తున్నాం



ఆ రెండు రోజుల్లో వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులంతా పొలం బాట పట్టాలన్నారు. ప్రభుత్వం నుంచి రైతులకు అందించే వాటి గురించి పూర్తి స్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలని సునీత అన్నారు. ఈ ఖరీఫ్ లో సరిగా వర్షాలు లేక పంటలు పండక రైతులు ఎన్నోరకాల ఇబ్బందులుపడుతున్నారని.. వారు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకునే విధంగా సూచనలు,సలహాలుఇవ్వాలన్నారు. వ్యవసాయంలో మెలకువలు తెలియచేస్తూ మంచి ఫలితాలు పొందేవిధంగా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. అలాగే ఈ కార్యక్రమం ద్వారా నూతన వ్యవసాయ పద్ధతులు, యంత్ర పరికరాలు,ప్రకృతివ్యవసాయం,పాడి పంటలు గురించి తెలియజేయాలన్నారు. రైతులకు కోరిన వెంటనే మట్టి పరీక్షలు నిర్వహించాలని సూచించారు. అన్ని గ్రామాల్లో ఈ క్రాప్ నమోదును జాగ్రత్తగా చేయాలని సునీత ఆదేశించారు.

## పేద రైతు ఆత్మహత్యకు బాధ్యులు రెవిన్యూ అధికారులే..సాకే హరి

**అనంతపురం సెప్టెంబర్ 24 మనంన్యూస్ ప్రతినిధి :** పేద రైతు కుమ్మరి సూర్యనారాయణ ఆత్మహత్యకు పూర్తి బాధ్యత రెవెన్యూ అధికారులదేనని ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి మండిపడ్డారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిఆర్ఓ ఛాంబర్ ఎదుట ధర్నా నిర్వహించారు. రైతు సూర్యనారాయణ ఆత్మహత్యకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా సాకే హరి మాట్లాడుతూ ఏళ్ల తరబడి సమస్యలు పరిష్కారం చేయక పోవడం వలనే పేదలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ధ్వజమెత్తారు.ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు కళ్ళు తెరిచి సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.



# శ్రీ రామదేవుడి రథానికి నిప్పు



డిఎస్పి రవిబాబు హుటా హుటానా చేరుకుని క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ విషయం కాస్త ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు విషయం తెలియగానే కలెక్టర్, ఎస్పీలకు కీలక ఆదేశాలు జారీ చేసినట్టు సమాచారం. దీనిపై జిల్లాస్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో సందర్శించి చున్నంగా పరిశీలించారు.అగ్ని ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని జిల్లా ఎస్పీ పి.జగదీష్ తో కలిసి పరిశీలించిన జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హనకనహాల్ గ్రామంలో రథానికి అగ్ని ప్రమాదంపై క్షుణ్ణంగా విచారణ చేయించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు మంగళవారం కనేకల్ మండలం హనకనహాల్ గ్రామంలో ఉన్న రాముడు మరియు హనుమాన్ స్వామి వార్ల ఆలయం వద్ద ఉన్నటువంటి రథానికి అగ్ని ప్రమాదం జరిగిన ఘటన స్థలాన్ని పరిశీలించడం జరిగిందన్నారు.రాముడు మరియు హనుమాన్ స్వామి వార్ల ఆలయం వద్ద ఉన్నటువంటి రథానికి అగ్ని ప్రమాదం జరగడం అది కూడా ఎవరో ఒకరు కావాలని మధ్య రాత్రిలో నిప్పు పెట్టారని సమాచారం రావడంతో మొత్తం రెవెన్యూ మరియు పోలీసు యంత్రాంగం అప్రమత్తమై ఎండోమెంట్ అధికారి కూడా సమాచారం తెలుసుకొని ఘటనా స్థలానికి రావడం జరిగిందన్నారు. అర్ధరాత్రి 12:35 నుంచి 12:45 గంటల మధ్య ప్రమాదం జరిగితే చుట్టుపక్కల వాళ్లు గుర్తించి పక్క వాళ్ళని పిలిపించి వెంటనే ఆర్పడం జరిగిందన్నారు. రథానికి ముందు భాగం కాలిందన్నారు. ఎండోమెంట్ పరిధిలో ఒక ఆలయం ఉంటే, మరొక ఆలయం ప్రైవేట్ మేనేజ్మెంట్ పరిధిలో ఉందన్నారు. మండల ఇన్చార్జి మరియు ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ వచ్చి పోలీస్ వారికి ఫిర్యాదు ఇవ్వడం జరిగిందని, ఈ విషయమై పోలీసు వారు వెంటనే చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. గ్రామంలో లా అండ్ ఆర్డర్ పరిస్థితి ఎలా ఉంది, చరిత్ర పరిస్థితి ఎలా ఉంది అనేది పరిశీలిస్తే ప్రాథమికంగా ఎలాంటిది కనిపించలేదని, అరుదైన సంఘటన జరిగిందని తెలిపారు. ఈరోజు ఉదయం దర్యాప్తు మొదలైందని, ఎప్పటికప్పుడు పరిస్థితిని ఎస్పీ గారితో కలిసి మాట్లాడడం జరుగుతున్నదని గ్రామస్థాయి మండల స్థాయి నుండి రిపోర్టులు తీసుకోవడం జరుగుతున్నదని, పూర్తి వివరాలు స్టేట్మెంట్స్ ఇస్తారు, సందేహాలు ఉన్న వాటిని తీసుకుని క్షుణ్ణంగా విచారణ చేయించడం జరుగుతుందన్నారు. గ్రామంలో తప్పుగా ప్రవర్తించే వ్యక్తులు ఎవరైతే ఉన్నారో వారిని గుర్తించి వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. అంతేకాకుండా ప్రతి ఒక ఆలయాల వద్ద జనసందడి ఉండే ప్రదేశాలలో, దేవాలయాల ముఖ్యమైన, ప్రాముఖ్యత ఉన్న ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా గట్టి చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో దేవాలయాలకు సంబంధించి మూడు సర్కిల్స్ లోనే ఏర్పాటు చేసి దేవాలయాలపై ప్రజలకు అవగాహన కల్పించడంజరుగుతుందన్నారు. దేవాలయాల వద్ద అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పనకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అనంతరం ఎస్పీ పి. జగదీష్ మాట్లాడుతూ ఈ ఘటనకు సంబంధించి ఎటువంటి క్రిమినల్, కుల మతాల వల్ల గాని, గొడవల వల్ల జరిగినది కాదని ప్రాథమికంగా చేపట్టిన సమాచారం. రెండు వర్గాలు ఒకే సామాజిక వర్గానికి చెందిన అది రెడ్డి వర్గానికి చెందిన వారి మధ్య జరిగిన సంఘటనగా ఎస్పీ జగదీష్ బాబు తెలిపారు. మరింత విచారణ అనంతరం మరింత సమాచారాన్ని తెలియపరుస్తామని మీడియాకు వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఘటనకు పాల్పడిన నిందితులను పట్టుకునేందుకు 4 బృందాలుగా ఏర్పాటు చేశారు. రథం కాలిన ప్రదేశంలో నిందితులకు సంబంధించిన సంచారం సేకరించినట్టు తెలుస్తోంది. సంఘటన స్థలంలో లభ్యమైన సమాచారం ఆధారాలు మేరకు నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టినట్టు సమాచారం. ఈ కార్యక్రమంలో కళ్యాణ్ దుర్గం ఆర్డీవో సుస్మిత, డి.ఎస్.పి, తహసిల్దార్, వీఆర్వో పాల్గొన్నారు.

# బది"లీలల్లో ఆ..రెడ్డీస్ వ్యూహాలు...!?

నుండి, సత్యనారాయణ పబ్లిక్ హెల్త్ నుండి ఏటీపీ, మూర్తి పుట్టపర్తి నుండి, రాజేష్ కడప నుండి బదిలీపై అనంతపురం నగరపాలక సంస్థకు వస్తున్నారు.అనంతపురం లీగల్, సెప్టెంబర్ 24 మనం న్యూస్ : ప్రభుత్వ నియమ నిబంధనలను తుంగలో తొక్కి, మినహాయింపు ఉత్తర్వులను వెసులుబాటుకు పాతరేసి అనంత నగరంలో ఓ ఇద్దరు ఇంజనీర్లకు కిలోమీటర్ లోపే మళ్లీ అనంతనగరంలోనే పోస్టింగ్ ఇప్పించడం చూస్తే ఏ స్థాయిలో పైసల పైరవీలు సాగాయో ఇట్టే అర్థం చేసుకోవచ్చు.

**నగర పాలకలో బదిలీ అయింది వీరే** ఎట్టికెలకు మళ్ళీ సాధారణ బదిలీల్లో భాగంగా నగరపాలకలో పలువురు డిప్యూటీ ఇంజనీర్లు బదిలీ అయ్యారు వారిలో నగరపాలక సంస్థ నుండి రాంప్రసాద్ రెడ్డి తాడిపత్రికి ( ఆయన కోరుకున్న చోటికి ),'చంద్రశేఖర్ కడప, డి శేఖర్ పుట్టపర్తి, రవీంద్ర రెడ్డి ఈఎన్‌ఎసీ ఆఫీస్‌కు బదిలీ... **వస్తున్న కొత్త వారు వీరే..** సుబ్బయ్య తాడిపత్రి నుండి, సత్యనారాయణ పబ్లిక్ హెల్త్ నుండి ఏటీపీ, మూర్తి పుట్టపర్తి నుండి, రాజేష్ కడప నుండి బదిలీపై అనంతపురం నగరపాలక సంస్థకు వస్తున్నారు. **ఫలించని ఎమ్మెల్యే ఆదేశాలు, రికమండేషన్ ఉత్తర్వులు – వివాదాస్పదంగా బదిలీలు** వివాదాలకు అవకాశం కల్పించేలా ఈ బదిలీ ఉత్తర్వులు ఉన్నాయి .. కనీస ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ఈఎంసి, డిప్యూటీ ఈఎన్సీ వ్యవహార శైలి తయారైందని సొంత శాఖ ఉద్యోగులే విమర్శిస్తున్నారు. ఆరోగ్యం సరిగా లేని వారిని, చిన్నపిల్లలు ఉన్న వారిని, స్పౌవ్స్ కేసులను కూడా పరిగణలోకి తీసుకోకుండా పలు వురు అనంతపురం నగర పరిధిలో ఉన్న వారిని నగర పరిధిలో నే ఉత్తర్వులు ఇవ్వడం పై తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఎంతో ఆశగా పలువురు డిప్యూటీ ఇంజనీర్లు స్థానిక ప్రజా ప్రతినిధి రికమండేషన్ లెటర్లు తెచ్చుకున్నప్పటికీ వారి ఆశలు అడియాశ గానే మిగిలిపోయాయి.

**అనంతనగరంలోని ఆ ఇద్దరు ఇంజనీర్లను కిలోమీటర్ లోపే** ఎన్. సత్యనారాయణ అనంతపురం పబ్లిక్ హెల్త్ నుండి అనంతపురం నగరపాలక సంస్థకు, వి.జ్యోతి అనంతపురం టిట్కో నుండి అనంతపురం పబ్లిక్ హెల్త్ కు.. ఈ రెండు బదిలీ ఉత్తర్వులే ఉదాహరణ ఇందులో జరిగిన తిరకాసు బదిలీలకు. ఏ విధంగా తీసుకున్న వీరిద్దరి బదిలీ ఉత్తర్వులు ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధం. అంతేకాదు వీరితోపాటు అవినీతి వీరునిగా అనంత నగరపాలక సంస్థలో ముద్ర వేసుకున్న రాంప్రసాద్ రెడ్డి విషయానికి వస్తేఈబదిలీకూడా అందరూ ఆలోచింపజేసేలా ఉంది. అనంత నగరపాలకలో దీర్ఘకాలంగా తిష్ట వేసిన రాంప్రసాద్ రెడ్డి నీ తాడిపత్రికి వేయడం, అక్కడ పనిచేస్తున్న సుబ్బయ్యను అనంతపురం నగర పాలక కు వేయడం చూస్తే అటు ఇటు పోస్టింగ్ లతో బదిలీలల్లో కీలకంగా మారిన ఆ రెడ్డిస్ అధికారుల వ్యూహాలు ఇట్టే అర్థమవుతాయి. ఇందుకు సంబంధించిన పూర్తి కథనాన్ని కీలకంగా మారిన ఆ రెడ్డిస్ అధికారులు ఎవరూ? ఇందులోనే గోల్మాల్ బదిలీ లీలలను మరో కథనంలో పాఠకులకు వివరించే ప్రయత్నం చేస్తాం.

# అను"మతులు" లేవ్...!

భాగంగా బాధ్యతగా చర్యలు తీసుకోవాల్సిన ప్లానింగ్ అధికారులు కేవలం పాలకుల సాకు చూపి ఆ దిశగా చర్యలు లేకపోవడంతో నగరంలో కొందరు భవన యాజమానులు ఆడింది ఆట పాడిందే పాటగా తయారైంది.

**మచ్చుకు ఒకటి తీసుకుంటే...** ప్రభుత్వం మాదే ఆ పాలకులు మా వారే అన్నట్లుగా కోవూరు నగర్‌లోని నీలం సంజీవరెడ్డి బిల్డింగ్ రోడ్డు రవి పెట్రోల్ బంక్ పక్కన ఎలాంటి అనుమతులు లేకుండా కనీసం ల్యాండ్ టాక్స్ కూడా కట్టకుండా వజ్రా మార్ట్ పేరుతో ఒక అనధికారిక షాపింగ్ మాల్ ఏర్పాటు అయింది. ఇది చాలు అన్నట్లుగా వారిని ఉదాహరణ తీసుకొని దాని పక్కనే మరో మాల్ అది కూడా రోడ్డు స్థలంలోకి ఎలాంటి అనుమతులు లేకుండా, వి ఎల్ టి కూడా చెల్లించకుండా పిల్లర్ సిస్టంతో ఎలాంటి సెట్ బ్యాక్స్ లేకుండా శాశ్వత నిర్మాణాలను యదేచ్ఛగా చేపడుతున్నారు. ఇంత జరుగుతున్నా ప్లానింగ్ అధికారులు కానీ నగర పాలకవర్గ ముఖ్య ప్రజాప్రతినిధులు కానీ అటువైపు కన్నెత్తి చూడకపోవడంతో పలు విమర్శలకు తావిచ్చేలా ఉంది. ఈ రెండు అనధికారక నిర్మాణాల వల్ల ప్రభుత్వానికి రూ,లక్షల్లో నష్టం వాటిల్లిందని పలువురు స్థానిక ప్రజలు ఆందోళన చెందుతున్నారు. దీనికి తోడు రోడ్డులోకి వచ్చి నిర్మాణాలు చేపడుతుండడంతో పార్కింగ్ ప్రదేశం ప్రశ్నార్థకంగా మారి భవిష్యత్తు రాకపోకలకు ఇబ్బంది కలిగే అవకాశం లేకపోలేదని స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

**అధికారుల దృష్టికి తీసుకెళ్లాము** స్థానిక కార్పొరేటర్ చింతకుంట సుశీలమ్మ అక్కడ ఏర్పాటు అవుతున్న ఆ షాపింగ్ మాల్స్‌కు సంబంధించి నిర్మాణ అనుమతులు, విఎల్‌టి ( ల్యాండ్ టాక్స్) కూడా చెల్లించాల్సి ఉందని, ఇదే విషయం ఆ భవన యాజమానులకు తెలియజేశామన్నారు. ఈ షాపింగ్ మాల్స్ ఎలాంటి అనుమతులు తీసుకోలేదన్న విషయం నగరపాలక ప్లానింగ్ అధికా రులకు కూడా తెలుసని, అయితే ప్రస్తుతం వీఎల్టి దరఖాస్తు చేసుకున్నట్లు ఆ యాజమానులు చెబుతున్నారని, అయితే తమ డివిజన్ పరిధిలో ఎక్కడ అనధికారిక కట్టడాలను ప్రోత్సహించే ప్రసక్తి లేదని వాటిపై చర్యలు తీసుకునేలా తమ వంతు కృషి చేస్తామన్నారు. ఏది ఏమైనా అనధికారిక కట్టడాల ద్వారా ప్రభుత్వానికి రూ, కోట్లలో జరుగుతున్న నష్టం పై, రోడ్డు ఆక్రమణలకు సంబంధించిన విషయం పై ముఖ్య అధికార పాలకులు చొరవ చూపాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# పురుగుల మందు తాగిన రైతు : అస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి

నా భర్త ఆత్మహత్యకు రెవిన్యూ అధికారులే బాధ్యులు..విలపిస్తున్న మృతుడి భార్య



**అనంతపురం సెప్టెంబర్ 24 మనంన్యూస్ ప్రతినిధి :** తన భూమికి సంబంధించిన పట్టాదారు పాసుపుస్తకం ఇవ్వడానికి రెవిన్యూ అధికారులు లంచం అడిగారని, ఆర్థిక స్తోమత లేక తాను ఇవ్వలేకపోవడంతో తన పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ సోమ వారం అనంతపురం కలెక్టరేట్లో ఓ రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. తీవ్ర అప స్మారక స్థితిలోకి వెళ్లిన రైతు మంగళ వారం ఉదయం అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో మృతి చెందారు. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన మేరకు ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలం కృష్ణాపురం గ్రామానికి చెందిన రైతు సూర్య నారాయణకు బుదేదు వద్ద 1.54 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. ఈ భూమికి సంబంధించి తనకు పట్టాదారు పాస్ పుస్తకం మంజూరు చేయాలని పలుమార్లు రైతు మండల, జిల్లా రెవిన్యూ అధికారులు దృష్టికి తీసుకెళ్లినా ఎవరూ పట్టించుకోలేదు.పట్టాదారు పాసు పుస్తకం కోసం సంబంధిత వి.ఆర్.ఓ.లంచం అడిగాడని ఆర్థిక స్తోమత లేక తాను లంచం ఇవ్వలేదని దీనితో తన పట్ల తీవ్ర నిర్లక్ష్యం చూపుతున్నారని రైతు ఆరోపిస్తూ కలెక్టరేట్లో జరిగిన గ్రీవెన్స్ లో రైతు సూర్యనారాయణ జిల్లా కలెక్టర్ కు అర్జీ సమర్పించడానికి వెళ్లి అక్కడ కూడా తనకు న్యాయం జరగడంలేదని భావించి తీవ్ర మనస్థాపంతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలోనే ఆయన పురుగుల మందు తాగాడు. వెంటనే అక్కడున్నవారు అతన్ని చికిత్స నిమిత్తం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించి మంగళవారం రైతు మరణించాడు. కుటుంబ సభ్యుల ఆందోళన : తన భర్త సూర్యనారాయణ ఆత్మహత్యకు రెవిన్యూ అధికారులే బాధ్యులంటూ మృతుడి భార్య ఆరోపించింది. ముఖ్యంగా సంబంధిత వి.ఆర్.ఓ లంచం డిమాండ్ చేసాడని, తాము ఇవ్వలేక పోవడంతో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించాడని ఆమె విలపించింది. జరిగిన సంఘటనపై జిల్లా కలెక్టర్ స్పందించి తన కుటుంబానికి న్యాయం చేయాలని మృతుడి భార్య డిమాండ్ చేశారు.పట్టాదారు పాసు పుస్తకం ఇవ్వాలని ఎన్నిమార్లు అధికారులకు మొరపెట్టుకున్నా ఎవరూ పట్టించు కోలేదని,పైగా చులకన చేసి మాట్లాడారని అందువల్లే తన భర్త సూర్యనారాయణ ఆత్మహత్య చేసుకున్నాడని ఆమె ఆసుపత్రి వద్ద కన్నీటి పర్యంతమయ్యారు. సోమవారం ఉదయం కలెక్టరేట్లో తన భర్త పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలో పడిపోతే తమకు సాయంత్రం వరకు ఎవరు సమాచారం అందించలేదని ఆమె వాపోయింది.ఇక ప్రభుత్వ అస్పత్రిలో సరైన వైద్య చికిత్సలు సకాలంలో అందించ లేదన్నారు. అస్పత్రిలో వైద్య సిబ్బంది నిర్లక్ష్యంతో తన భర్త మరణించాడని ఆమె ఆరోపించారు.

# గుమ్మేపల్లిలో ఇది మంచి ప్రభుత్వ కార్యక్రమం

**సింగనమల సెప్టెంబర్ 24 మనంన్యూస్ :** సింగనమల మండలం గుమ్మేపల్లి గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం సింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశానుసారం గుమ్మేపల్లి గ్రామంలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి సచివాలయ సిబ్బంది తెలుగుదేశం నాయకుల ఆధ్వర్యంలో ఇది మంచి ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గడిచిన 100 రోజుల్లో 100కు పైగా చేసిన అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిం చారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ మొదటి వంద రోజుల్లోనే ఇది మంచి ప్రభుత్వం అని ప్రజల చేత అనిపించు కుంటుందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం సామాజిక పింఛన్లు రూ.3 వేలు నుండి 4 వేల రూపాయలకు పెంచిందని, 2024 ఏప్రిల్ నుంచి పెంచిన పింఛను జూలై నెలలో 7వేల చొప్పున లబ్ధిదారులకు అందించామని వివరించారు. అదేవిధంగా అంగవైకల్యం కలవారికి, బెడ్ రిడెన్ వారికి రూ .15 వేల వరకు పింఛను పెంపు చేయడం జరిగిందని, ప్రభుత్వం అన్న క్యాంటీన్లను



ప్రారంభించి బడుగు బలహీన శ్రామిక వర్గాలకు రూ. 5 కే అల్పాహారం, 5 రూపా యలకే భోజనం అందిస్తోందన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుతో ప్రజల ఆస్తుల భద్రతకు భరోసా ఇచ్చిందన్నారు. నిరుద్యోగ యువతకు భరోసా కల్పిస్తూ మెగా డీఎస్సీ పై రాష్ట్ర ముఖ్యమంత్రి మొదట సంతకం చేశారని గుర్తు చేశారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ప్రజలతో మాట్లాడి ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్లను గోడకు అతికించారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది నాగ రాజు నవీన్ గ్రామ ప్రజలు తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## రైతులకు అధిక దిగుబడులు తీసుకురావడమే పొలం పిలుస్తోంది కార్యక్రమం



**హిందూపురం రూరల్ సెప్టెంబర్ 24 మనంన్యూస్ :** స్థానిక వ్యవసాయ అనుబంధ శాఖల ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం చలివెందల మరియు బాలంపల్లి గ్రామాల నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సురేంద్రనాయక్ మాట్లాడుతూ పొలం పిలుస్తుంది కార్యక్రమం ప్రతి మంగళ మరియు బుధవారంలలో నిర్వహిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం తక్కువ పెట్టుబడితో నాణ్యమైన అధిక దిగుబడులు నికర ఆదాయం పెరగడానికి ఈ విస్తరణ కార్యక్రమం ఉపయోగపడతాదని తెలియజేశారు. పట్టు పరిశ్రమ అధికారి ఆదిశేషులు మాట్లాడుతూ శాఖలో ఉన్న పథకాల గురించి తెలియజేశారు. అంతేగాక పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రాధిక , ఉద్యాన విస్తరణాధి లక్ష్మీనారా యణ వారి శాఖలలో ఉన్న కార్యక్ర మాల గురించి రైతులకు తెలియజేయడం జరిగింది. అలాగే మట్టి నమూనాల ఫలితాలను రైతులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు సోదరులు చిన్నారెడ్డి ,వెంకటరెడ్డి ,సిద్దారెడ్డి , భగవంతప్ప రైతు సేవ కేంద్రం సిబ్బంది రమ్యకృష్ణ, స్వప్న , రవి మొదలగువారు పాల్గొన్నారు.

# వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే ప్రభుత్వ ధ్యేయం

- పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

**కళ్యాణదుర్గం సెప్టెంబర్ 24 మనంన్యూస్ :** వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడం కోసం ప్రభుత్వం వ్యవసాయ అధికారులు శాస్త్రవేత్తలు రైతుల పొలానికే వెళ్లేలా కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని కళ్యాణదుర్గం పట్టణంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని లాంచనంగా జెండా ఊపి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ప్రారంభించారు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడం కోసం వారంలో ప్రతి మంగళవారం బుధవారం రోజున వ్యవసాయ అధికారులు శాస్త్రవేత్తలు ప్రజాప్రతినిధులు పొలం వద్దకు వెళ్లి తక్కువ పెట్టుబడులతో ఎక్కువ దిగుబడులు సాధించేలా పంటలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టడం వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు పరికరాలు వాడటం సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించడం క్షేత్ర స్థాయిలో రైతుల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కార మార్గాలు తెలుపడం వ్యవసాయ పథకాలపై అవగాహన కల్పించడం జరుగు తుందని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు తెలిపారు.



# పెద్ద ఆసుపత్రి వద్ద అన్నదాన కార్యక్రమం



**అనంతపురం, సెప్టెంబర్ 24, మనంన్యూస్ :** నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ "పుట్టినిల్లు" ఆశ్రమం ఆధ్వర్యంలో అనంతపురంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పేద ప్రజలకు ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ ఎస్.నిర్మలమురళి అన్నదానం చేశారు. నిత్యసురభి ట్రస్ట్ పుట్టినిల్లు ఆశ్రమం నిర్వాహకులైనటువంటి పురుషోత్తం మురళీకృష్ణ, నిర్మల మురళి వారి కుమారుడు చిరంజీవి కవిన్ ఆదిత్య మా కుటుంబం తరపున చేసిన పనిలో సత్ఫలితం వచ్చినందుకు అన్న ప్రసాద కార్యక్రమం చేయడం మాకెంతో సంతోషంగా ఉంది. ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్. ఎస్.నిర్మలమురళి మాట్లాడుతూ సత్ఫలితాలు రావాలని ఎన్నో పూజలు, వ్రతాలు, నోములు చేయడంతో పాటు అన్నదానం చేస్తే మంచిదన్నారు. పేదలకు ఏదో ఒక రూపంలో సేవ చేయడం ద్వారా పుణ్యం వస్తుందన్నారు. సంపాదించిన సంపదలో కొంత ధనం అవసరంలో ఉన్న వారికి వినియోగించడం గొప్ప విషయం. ఇవాళ దాదాపు 200 మందికి అన్నదానం చేయడం ఎంతో సంతోషంగా ఉంది. ఆసుపత్రి వద్ద సుదూర ప్రాంతాల నుంచి వచ్చినటువంటి వృద్ధులు, మహిళలు, చిన్న పిల్లల ఆకలి తీర్చటానికి ఇలాంటి అన్నదాన కార్యక్రమాలు ప్రతి ఒక్కరు చేయాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సోదా మణి, నబి రసూల్, సుబ్బారావు, ఓబులపతి, కిష్టప్ప, రవికుమార్, చంద్రశేఖర్, నల్లప్ప, రామకృష్ణ, మణిదీప్, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డిపై కేసు నమోదు

**ధర్మవరం సెప్టెంబర్ 24 మనంన్యూస్ :** ధర్మవరం సబ్ జైలు వద్ద బీజేపీ కార్యకర్తలు, వైసిపి శ్రేణుల మధ్య జరిగిన ఘర్షణకు బాధ్యుడు మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డియేనని అతడిపై కేసు నమోదు చేశారు. కేతిరెడ్డి ఆదేశం మేరకే అతడి అనుచరులు తనపై దాడి చేశారని బాధితుడైన బీజేపీ కార్యకర్త ప్రతాప రెడ్డి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయడంతో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డితోపాటు జడ్పీ వైస్ ఛైర్మన్ కామిరెడ్డిపల్లి సుధాకర్ రెడ్డి, ప్రతాప రెడ్డి, కారు డ్రైవర్ రామాంజనేయులు, అంజి, రఫీ విజయ్, రంగారెడ్డి, శ్రీనివాస రెడ్డిలపై వివిధ సెక్షన్ల క్రింద కేసులు నమోదు చేశారు.అదేవిదంగా కేతిరెడ్డి కారు డ్రైవర్ రామాంజనేయులు కూడా తనపై హత్యాయత్నం జరిగిందంటూ పలువురు కూటమి నాయకులపై పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసినట్లు సమాచారం.

# వికసించిన బ్రహ్మ కమలం

**ఓడిచెరువు, సెప్టెంబర్ 24,మనంన్యూస్ :** మండల పరిధిలోని వేమారెడ్డి పల్లి గ్రామానికి చెందిన టీవీ5 రిపోర్టర్ బుద్దల గోపీనాథ్ రెడ్డి స్వగృహంలో సోమవారం రాత్రి బ్రహ్మ కమలం వికసించింది. దీంతో బ్రహ్మ కమలానికి గోపి నాథ్ రెడ్డి ప్రవీణ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామంలోనిప్రజలువచ్చి బ్రహ్మ కమలంనికిప్రత్యేక పూజలు నిర్వహించారు.



## టీసీ మారెప్ప కుటుంబ సభ్యులను పలకరించిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు

**కళ్యాణదుర్గం సెప్టెంబర్ 24 మనంన్యూస్ :** గతంలో ఎన్నడూ లేని విధంగా కొత్త రాజకీయ ఒరవడికి శ్రీకారం టీసీ మారెప్ప కుమారుడికి రూ 1లక్ష ఆర్థిక సాయంకళ్యాణదుర్గంలో మొట్టమొదటి ఎమ్మెల్యే టీసీ మారెప్ప కుటుంబసభ్యుడుటీసీసురేష్‌నుఎమ్మెల్యేఅమిలినేని సురేంద్ర బాబు పలకరించారు. కుటుంబ యోగ క్షేమాలు తెలుసుకున్నారు ఒక మాజీ ఎమ్మెల్యే కుమారుడు కుటుంబ పోషణ కోసం తిమ్మాపురం నుండి కంబదూరు పలు ప్రాంతాలకు ఆటో నడుపుతున్నారని ఆయన తెలియజేశారు దీంతో ఎమ్మెల్యే చలించి పోయి మీ కుటుంబానికి అండగా ఉంటామని ఏ సమస్యలు వచ్చినా తనను సంప్రదించాలని కోరారు అనంతరం టీసీ మారెప్ప కుమారుడు సురేష్‌కు రూ 1లక్ష ఆర్థిక సాయం చేశారు దీంతో నియోజకవర్గం వ్యాప్తంగా ప్రజలుమేధావులురాజకీయనాయకులువిద్యావేత్తలుప్రశంసలు కురిపిస్తున్నారు.



# అనర్హులను ఏరివేస్తాం.. అర్హులందరికీ పింఛన్లు ఇస్తాం

- ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత - పలు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ
- గ్రీన్ కో సహకారంతో వాటర్ ప్లాంట్ ప్రారంభం - ప్రజలతో అధికారులు బాధ్యతాయుతంగా ఉండాలన్న సునీత





**అనంతపురం, సెప్టెంబర్ 24, మనంన్యూస్ :** వైసీపీ హయాంలో అర్హులకు పింఛన్లు ఇవ్వకుండా.. అనర్హులకు పెద్ద ఎత్తున ఇచ్చారని.. అలాంటి వాటిని ఏరివేస్తామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు నియోజకవర్గం, ఆత్మకూరు మండలంలోని పలు గ్రామాల్లో ఆమె ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా మండలంలోని గ్రామాలలో సిసి రోడ్ల అభివృద్ధి కోసం.. రూ. 2.60కోట్లు మంజూరు కాగా.. వాటికి సంబంధించిన పనులను ఆమె ప్రారంభించారు. ముట్టాల గ్రామంలో 30లక్షలతో, పాపంపల్లి గ్రామంలో 20లక్షలతో, ఆత్మకూరు పంచాయతీలో 96లక్షలతో సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. గొరిదిండ్ల గ్రామంలో గ్రీన్ కో ఎనర్జి కంపెనీ వారి సహకారంతో 10లక్షలతో ఏర్పాటు చేసిన శుద్ధజల త్రాగునీటి కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు సందీప్ 20లీటర్ల వాటర్ క్యాన్లను గ్రామస్థులకు పంపిణీ చేశారు. ఆత్మకూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మిని సైన్స్ ల్యాబ్ ను ప్రారంభించారు. సైన్స్ ల్యాబ్‌లోఏర్పాటుచేసిన వాటిని సునీత పరిశీలించి.. విద్యార్థులకు ఏ రంగంలో, ఏ అంశంపై ఆసక్తి ఉందో అందుకు తగిన విధంగా ప్రోత్సహించాలని ఆమె సూచించారు. పిల్లలు బాగా చదువుకొని వివిధ రంగాలలో ప్రయోజకులు కావాలని ఆమె ఆకాంక్షించారు. పాఠశాలకు వాటర్ ప్లాంట్, ప్రహరీ గోడ కావాలని అడగ్గా దానికి సునీత సానుకూలంగా స్పందించారు. అలాగే పాఠశాలలో అబ్దుల్ కలాం విగ్రహం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేయగా.. ఆమె వెంటనే విగ్రహం ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. మరోవైపు గ్రీన్ కో కంపెనీ వారిని ముట్టాల, పాపంపల్లి, కుర్లపల్లి, పి.యాలేరు గ్రామాలతో పాటు, కొన్ని గ్రామాలకు కూడా వాటర్ ప్లాంట్స్ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరగా.. కంపెనీ ప్రతినిధులు వెంటనే అంగీకరించారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకివచ్చినప్పటినుంచిఅభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు గ్రామాల్లో కనిపిస్తున్నాయన్నారు. ఎక్కడికి వెళ్లినా ప్రజల నుంచి మంచి స్పందన కనిపిస్తోందన్నారు. ముఖ్యంగా పింఛన్ల పెంపుపై లబ్ధిదారుల్లో హర్షం వ్యక్తమవుతోందన్నారు. మెగా డీఎస్సీ విడుదల చేయడంతో నిరుద్యోగుల్లో ఒక నమ్మకం ఏర్పడిందన్నారు. ప్రజల భూములపై వారికే సర్వ హక్కులు ఉండాలని.. అలాగే వాటికి రక్షణగా ఉండాలనే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేసినట్టు వివరించారు.ఎన్నికల ముందు ఇచ్చినహామీల్లో చాలావాటినిఇప్పటికేనెరవేర్చామని..మిగిలిన వాటిని కూడా త్వరలోనే నెరవేరు స్తామన్నారు. కార్యకర్తలు,నాయకులుప్రజల్లోకి వెళ్లి.. మనం చేసిన మంచినివివరించాలన్నారు.వైసీపీప్రభుత్వం లోఅర్హులకుపథకాలుఅందకుండా..అనర్హులకు లబ్ధిచేకూర్చారన్నారు.రేషన్‌కార్డులు,పింఛన్లుతొలగించారన్నారు.అందుకేఅనర్హులనుఏరివేసిఅర్హులకు పథకాలుఅందేలాచూస్తామన్నారు.అనర్హులు స్వచ్ఛందంగావాటినివదులుకోవాలనిసునీత సూచించారు.

# పీవీకేకేలో 5 రోజుల ఎఫ్‌డీపీ శిక్షణా కార్యక్రమం

**అనంతపురం, సెప్టెంబర్ 24, మనంన్యూస్ :** పీవీకేకేఐటీ ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఈసీఈ) విభాగం, జేఎన్టీయూఏ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ సెంటర్ (ఎఫ్‌డీసీ)తో కలిసి "ఏఐ ఇంటిగ్రేటెడ్ గ్రీన్ వైర్‌లెస్ కమ్యూనికేషన్ అండ్ సెన్సార్ టెక్నాలజీస్" పై ఐదు రోజుల ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఎఫ్‌డీపీ)ను ప్రారంభించింది. ఎఫ్‌డీసీ డైరెక్టర్ ప్రొఫెసర్ జి. ప్రశాంతి ప్రారంభోత్సవ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. తన ప్రారంభ ప్రసంగంలో, ప్రొఫెసర్ ప్రశాంతి వైర్‌లెస్ కమ్యూనికేషన్, సెన్సార్ టెక్నాలజీలపై ఏఐ యొక్క విప్లవాత్మక ప్రభావాన్ని నొక్కిచెప్పారు. ఈ అభివృద్ధి చెందుతున్న రంగంలో తాజా పరిణామాలను అన్వేషించడానికి ఈ ఎఫ్‌డీపీ ఫ్యాకల్టీ సభ్యులకు ఒక అద్భుతమైన వేదికగా ఉపయోగపడుతుందని ఆమె ప్రస్తావించారు. ఎస్‌బీఈఎస్ చైర్మన్ డాక్టర్ పల్లె కిషోర్, ప్రిన్సిపాల్ డాక్టర్ బి. రమేష్ బాబు, వైస్ ప్రిన్సిపాల్, ఎఫ్‌డీపీ కోఆర్డినేటర్ డాక్టర్ పి. దీప్తి జోర్దానా వంటి ప్రముఖ అతిథులు సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. మేనేజ్‌మెంట్ ప్రతినిధి శ్రీ కె. శ్రీకాంత్ రెడ్డి, ఈసీఈ విభాగాధిపతి డాక్టర్



ఎం.వి. శ్రీరాజ్ కూడా హాజరయ్యారు. జేఎన్టీయూఏసీఈ ఈసీఈ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్, విభాగాధిపతి డాక్టర్ జి. మమత ప్రత్యేక అతిథిగా కార్యక్రమానికి వచ్చారు. ఈ ఐదు రోజుల కార్యక్రమం ఫ్యాకల్టీ పాల్గొనేవారికి సంవాదాత్మక సెషన్లు, ప్రాక్టికల్ వర్క్‌షాప్‌లు, ఉత్తేజకరమైన చర్చలలో పాల్గొనే అరుదైన అవకాశాన్ని అందిస్తుంది. ఈ సమగ్ర అనుభవం ఏఐ-ఇంటిగ్రేటెడ్ గ్రీన్ వైర్‌లెస్ కమ్యూనికేషన్, సెన్సార్ టెక్నాలజీలలో వారి జ్ఞానాన్ని, నైపుణ్యాలను పెంపొందించడానికి లక్ష్యంగా పెట్టుకుంది.

# రైతన్న కళ్ళల్లో ఆనందం చూడాలన్నదే సిఎం చంద్రబాబు ధ్యేయం

పొలం పిలుస్తోంది బాధ్యతగా నిర్వహించాలి - ఎమ్మెల్యే ఎంఎస్ రాజు





**గుడిబండ(మడకశిర), సెప్టెంబర్ 24,మనం న్యూస్:** దేశానికి వెన్నుముఖలాంటి రైతన్నల కళ్ళల్లో ఆనందం చూడాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధ్యేయమని ఎమ్మెల్యే ఎంఎస్ రాజు తెలిపారు.గుడిబండ మండలం, ముత్తుకూరు గ్రామ సమీపంలో మంగళవారం వ్యవసాయశాఖ, అనుబంధ రంగాల ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పొలం పిలుస్తోంది కార్యక్రమం ద్వారా రైతులు లాభసాటి వ్యవసాయానికి పునాది వేసేందుకు ఎంతగానో దోహద పడుతుంద న్నారు. అత్యాధునిక,సాంకేతిక పరిజ్ఞానంతో డ్రోన్ ద్వారా పంట పొలంలో ఎరువులు,మందులను పిచికారీ చేసే డ్రోన్‌ను ప్రారంభించడం హర్షించ దగ్గ విషయమన్నారు.ఎమ్మెల్యేతో పాటు మడకశిర వ్యవసాయశాఖ ఉప సంచాలకులు కృష్ణమీనన్, డిడిఎచ్ అధికారి అమర్, గుడిబండ ఎఓ వీరనరేష్ తదితరులు కలసి పొలం పిలుస్తోంది కార్యక్రమం ద్వారా లాభసాటి వ్యవసాయంనకు పునాది వేస్తుందన్న గోడ పత్రికలను వారు విడుదల చేసారు.అదేవిదంగా ప్రత్యామ్నాయ పంటలు సాగుకు ప్రభుత్వం 80 శాతం రాయితీతో రైతులకు పంపిణీ చేస్తున్న ఉలువలలు,రాగి విత్తనాలు అందించారు.ఏది ఏమైనను ప్రభుత్వ ఎంతో ప్రతిష్టత్మాకంగా నిర్వహిస్తున్న పొలం పిలుస్తోంది కార్యక్రమం ద్వారా రైతన్నలను చైతన్య వంతులు చేయాల్సిందిగా వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులకు, సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ ఎఇఓలు, ఎంపిఇఓలు, రైతుసేవా కేంద్రం సిబ్బంది,ఉద్యాన వనశాఖ సిబ్బంది,రాష్ట్ర కుంచిటి వక్కలిగా సాధికారత కన్వీనర్ వివిఎం పాండురంగప్ప, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మండల కన్వీనర్ మద్దనకుంటప్ప, రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి కెఎన్ పల్లి సురేష్, తదితరులు, స్థానిక కూటమి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# మొరసలపల్లిలో "పొలం పిలిస్తోంది" కార్యక్రమం




**చిలమత్తూరు, సెప్టెంబర్ 24, మనంన్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖ చేపట్టిన పొలం పిలుస్తోంది కార్యక్రమం చిలమత్తూరు మండలంలోని మొరసలపల్లి రైతుసేవా కేంద్రం పరిధిలో మొరసలపల్లి, ముదిరెడ్డిపల్లి గ్రామాలలో వ్యవసాయ మరియు అనుబంధ శాఖల అధికారుల ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రతి మంగళ, బుధవారాల్లో మండలంలోని రైతు సేవ కేంద్రాల్లో నిర్వహిస్తామని స్థానిక ఏఓ వంశీకృష్ణ తెలిపారు. మరసలపల్లిలో రైతులతో మాట్లాడుతూ.. తక్కువ పెట్టుబడితో నాణ్యమైన అధిక దిగుబడులతోపాటు నికర ఆదాయం పెరగడానికి ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని తెలిపారు. పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ పురుషోత్తమరెడ్డి గాలికుంట వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించికు క్షుణ్ణంగా వివరించారు. పశుసంవర్ధక శాఖ అమలు చేస్తున్న వివిధ పథకాల గురించి తెలియ చేశారు. పట్టుపరిశ్రమ శాఖాధికారి చలపతి నాయుడు తన శాఖలో అమలవుతున్న పథకాల గురించి వివరించారు. కొత్తగా షెడ్లు నిర్మించుకునే రైతులకు 3,37,000 రూపాయల వరకు రాయితీ వర్తిస్తుందని తెలిపారు. అంతేకాకుండా నేత్రికలకు 75% వరకు రైతులకు రాయితీ వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మొరసలపల్లి, ముద్ధిరెడ్డిపల్లి గ్రామ రైతులు, క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

# ఏపీ అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా విజయ్ కుమార్



**ధర్మవరం సెప్టెంబర్ 24 మనంన్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గోనుగుంట్ల విజయ్ కుమార్ ఏ.పి. అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. బత్తలపల్లి మండలం మాల్యావంతం గ్రామానికి చెందిన గోనుగుంట్ల విజయకుమార్ తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి, విజయానికి ఎంతో కృషి చేశారు.ఆయనతండ్రిదివంగత అనంతరెడ్డి, తల్లి జయమ్మ లు గతంలో ధర్మవరంకు ఎమ్మెల్యేలుగా పనిచేశారు. ప్రస్తుతం విజయకుమార్ టిడిపి రాష్ట్ర కార్యదర్శిగా పనిచేస్తున్నారు.కాగా అతడికి ఏ.పి. అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ పదవి లభించడం పట్ల పలువురు దేశం నేతలు ఆయన ఇంటికి వెళ్లి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# రైతుల సూచన సలహాల కోసమే పొలం పిలుస్తోంది

**ఓడి చెరువు, సెప్టెంబర్ 24, మనంన్యూస్:** రైతులు సాగుచేసిన పంటకు సంబంధించి సూచనలు సలహాలు అందించేందుకు పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించినట్లు మండల వ్యవసాయ అధికారి ఇలియాజ్ అహ్మద్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని బాబాసాహెపల్లి మామిళ్ళకుంట్లపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బాబాసాహెబ్ పల్లి లో రైతు టీరంగారెడ్డి ,మామిళ్ళకుంట్లపల్లిలో వై. రామస్వామి రెడ్డి సాగుచేసిన వేరుసెనగ పంటలను పరిశీలించారు రైతులు సాగుచేసిన వేరుశనగ పంటలు తీసుకోవలసిన మెలకువలు పాటించాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు అవగాహన కల్పించారు. రైతులకు తగిన సూచనలు సలహాలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ వెంకటేష్, పట్టు పరిశ్రమ శాఖ టెక్నికల్ అసిస్టెంట్ నాగేశ్వరయ్య, వీ ఏ ఏ శ్రావణి,లలితా బాయి, అంజినాయక్, ఎంపీఈఓ సరస్వతి, టిడిపి నాయకులు నిజాం పొగాకు షబ్బీర్ సొదీ నాగరాజు రాష్ట్ర బీసీ సెల్ నాయకులు అంజినప్ప, సుధాకర్ రెడ్డి కంచి సురేష్, పీట్ల సుధాకర్, చికెన్ షాను, అంగడి భాష,తదితరులు పాల్గొన్నారు.



# అన్నివర్గాల అభివృద్ధే ప్రభుత్వ ద్యేయం

– వందరోజుల పాలనలో ప్రజలు క్షేమం – ఇది మంచి ప్రభుత్వం నకు అనూహ్య స్పందన – ఎమ్మెల్యే ఎంఎస్ రాజు



**గుడిబండ(మడకశిర), సెప్టెంబర్ 24, మనంన్యూస్:** అన్నివర్గాల ప్రజల అభివృద్ధే ఎన్డిఎ ప్రభుత్వ ద్యేయమని ఎమ్మెల్యే ఎంఎస్ రాజు తెలిపారు. గుడిబండ మండలం, ముత్తుకూరు గ్రామంలో మంగళవారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ వంద రోజులు ఎన్డిఎ ప్రభుత్వ పాలనలో అన్నివర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. ముఖ్య మంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే నిరుద్యోగ యువతీ యువకులకు డీఎస్సీ ప్రకటించిన ఘనత ప్రభుత్వానికే దక్కిందన్నారు. అవ్వ తాతలకు, వితంతువులకు ఇచ్చిన మాట ప్రకారము రూ 4వేల నుండి 7వేల రూపాయలకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పెంచిన మహానుభావుడు చంద్ర బాబునన్నారు. అన్న కాంటీన్ ద్వారా పేదల ఆకలి తీరుస్తున్న విషయం తెల్సిందేనన్నారు. విజయ వాడలో వరదలు వచ్చిన సందర్భంలో అక్కడేఉండి అహర్నిశలు కృషి చేసి అందరిని ఆదుకున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కిందన్నారు. భారతదేశంలో ఏ ముఖ్యమంత్రి చేయలేని విధంగా ప్రజల కష్టాలను అర్థం చేసుకుంటూ పరిపాలన సాగిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడునని ఆయన కొనియా డారు. గుడిబండ మండలం, ముత్తుకూరు పంచాయతీ గ్రామ ప్రజల మీద ఉన్న అభిమానంతో రూ 5కోట్ల నిధులను మౌలిక సదు పాయాల కోసం మంజూరు చేశారన్నారు. ముత్తు కూరు పంచాయతీలోని ఎనిమిది గ్రామాలకు రూ 21 లక్షల సిసి రోడ్ల మంజూరుకు చర్యలు చేపట్టి నట్లు ఆయన వివరించారు. అత్యధిక జనాభా ఉన్న ఈ పంచాయతీలో మినరల్ వాటర్ ట్యాం కును ఏర్పాటు చేస్తామని భరోసా నిచ్చారు. గురుకుల పాఠశాల కోసం రూ 24 కోట్ల రూపా యలు మంజూరుఅయ్యాయన్నారు. మారుమూల ప్రాంతం పిల్లలు బాగా చదువుకోవాలని విద్యాలయాలు ఏర్పాటుకు తనవంతు బాధ్యతగా కృషి చేస్తాన న్నారు. గుడిబండ మండలానికి డిగ్రీ కళాశాల ఏర్పాటుకు అధికారులు స్థల పరిశీలన కూడా చేశారన్నారు. రైతు, రైతు కుటుంబాలు ఆనందంగా ఉండాలంటే పంటలు పండాలి మన చెరువులకు హంద్రీనివా కాలువ ద్వారా కృష్ణ జలాలతో నింపేందుకు పాటుపడుతానన్నారు. ముత్తుకూరు చెరువుని అభివృద్ధి చేసుకోవడానికి నా వంతు కృషి చేస్తానని మాట ఇచ్చారు. చెరువు బాగు కోసం నాతో పాటు శ్రమధానం చేయాలని ఆయన పార్టీ శ్రేణులు, ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రామారావు, మండలం లోని అధికా రులు, సిబ్బంది, రాష్ట్ర కుంచిటి వక్కలిగా సాధికారత కన్వీనర్ విఎం పాండు రంగప్ప, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి. రాష్ట్ర రైతు ప్రతినిధి కెఎన్‌పల్లిసురేష్, మండలకన్వీనర్ మద్దనకు ంటప్ప, స్థానికనాయకులు, దుర్గేష్, మంజునాథ్, కృష్ణమూర్తి తదితరులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



## అమరాపురంలో పొలం పిలుస్తోంది ప్రారంభం

– ఎఓ మంజునాథ్



**అమరాపురం, సెప్టెంబర్ 24,మనంన్యూస్:** మండల కేంద్రమైన అమరా పురంలో మంగళవారం ప్రభుత్వం ఎంతగానో ప్రతిష్టత్మాకంగా నిర్వహిస్తున్న పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు మండల వ్యవసాయశాఖ అధికారి మంజునాథ్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవ సాయ శాఖ, అనుబంధ రంగాల సంస్థలు ఆధ్వర్యంలో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం ద్వారా లాభసాటి వ్యవసాయానికి పునాది వేస్తోందిఅన్న గోడ పత్రికలను అధికారపార్టీ నాయకులు, రైతులతో కలసి విడుదల చేసారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయశాఖ అధికారి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పొలం పిలుస్తోంది అనే కార్యక్రమాన్ని ప్రారంభి స్తున్నట్లు తెలియజేశారు. దీని ద్వారా వ్యవసాయ, అనుబంధ శాఖలు ప్రతి మంగళ, బుధవారం గ్రామాలను సందర్శించి గ్రామ రైతులతో మాట్లాడి వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాల మీద అవగాహన కలిగిస్తూ, రైతులకు ఏవైనా సమస్యలు ఉన్న తెలుసుకొని త్వరగా పరిష్కరించే దిశగా బాధ్యతగా పని చేస్తామని ఆయన వివరించారు. అధికారులు వారివారి శాఖల యందు ఉన్న సంక్షేమ పథకాల గురించి రైతులకు వివరించారు. ఈ పంట నమోదు రేపటితోపూర్తయిపోతుందన్నారు. ఈపంట నమోదు పూర్తయిన రైతులు ఆయా రైతు సేవా కేంద్రాలలో ఈ కేవైసీ చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సెరికల్చర్అధికారివేణుగోపాల్, పశుసంవర్ధశాఖకుసంబంధించి జోష్నా, ఎఈఓ అమర్ నాథ్ రెడ్డి, రైతు సేవా కేంద్రం సిబ్బంది కావ్య, సౌమ్య, మాజీ జెడ్పిటిసి, టిడిపి సీనియర్ నాయకుడు కె.నరసింహా మూర్తి, ఎస్సీసెల్ అధ్యక్షుడు జయకుమార్, తదితరులు స్థానిక నాయకులు, రైతుసోదరులు పాల్గొన్నారు.



## మానసికంగా శారీరకంగా ఆరోగ్యవంతంగా ఉండాలంటే క్రీడలు ఎంతో అవసరం

– ఎమ్మెల్యే ఎంఎస్ రాజు



**మడకశిర, సెప్టెంబర్ 24,మనంన్యూస్:** విద్యార్థులు మానసికంగా, శారీరకంగా, ఆరోగ్య వంతంగా ఉండాలంటే క్రీడల అటలపోటీలు ఎంతగానో దోహద పడుతాయని ఎమ్మెల్యే ఎంఎస్ రాజు తెలిపారు. మడకశిర పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మంగళవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బాలబాలి కలకు మండల స్థాయి క్రీడా పోటీలను నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతోపాటు క్రీడల ఆటలపోటీలు కూడా ఎంతో అవసరమన్నారు. ఎలాంటి అతలపోటిలలో కానీ గెలుపు, ఓటమిలను సమానంగా స్వీకరించాల న్నారు. విజయానికి ఓటమి తొలిమెట్టుగా భావించి ఆత్మస్థైర్యంతో ముందుకెళ్ళాలన్నారు. ప్రతి ఒక్కరు క్రీడా స్ఫూర్తితో అతలపోటిలను ఛాలెంజ్‌గా తీసు కుని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యా ర్థులను ఆశీర్వదిస్తూ క్రీడా కారులైన విద్యార్థులకు అల్ ద బెస్ట్ చెబుతూ ఆయన వాలీ బాల్ పోటీలు ప్రారంభించి విద్యార్థులతో మమేకమై వాలీ బాల్ ఆటలాడారు. స్కూల్ క్రీడా ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేరాజుకుశాలువాకప్పి, పూలమాలవేసి ఘన ంగా సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర కుంచిటి వక్కలిగాసాధికారతకన్వీనర్ విఎం పాండురం గప్ప, స్కూల్‌క్రీడాఫెడరేషన్‌నాయకుడు మురార్జి యాదవ్, క్రీడాఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యా ర్థులు, అధికారపార్టీకిచెందిననాయకులు పాల్గొన్నారు.



## డి.ఎస్.పి వెంకటేశ్వర్లును సన్మానించిన తెదేపా నాయకులు



**రాప్తాడు, సెప్టెంబర్ 24, మనంన్యూస్:** అనంత రూరల్ డి.ఎస్.పి వెంకటేశ్వర్లు ను రాప్తాడు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు శాలువాలు పూల మాలలతో స్వాగతం పలికారు. మాజీ కన్వీనర్ నారాయణస్వామి, కాం ట్రాక్టర్ జయరాముడు మాట్లాడుతూ రాప్తాడు మండల ప్రజలందరికీ నాణ్య మైన సేవలను అందించాలని కోరారు. కార్యక్రమంలో కోట్ల ఆంజనేయులు, రామకృష్ణ, నారాయణస్వామి, కృష్ణయ్య, పలువురు పాల్గొన్నారు.

# అలా నాటారు – ఇలా వాలాయి

నాసిరికంగా విద్యుత్ లైన్ పనులు– కొరవడిన అధికారుల పర్యవేక్షణ – బిక్కుబిక్కుమంటున్న రైతులు, వాహనదారులు

**చిలమత్తూరు, సెప్టెంబర్ 24, మనంన్యూస్ :** మండలంలోని పలగలపల్లి సబ్ స్టేషన్ పరిధిలో కొత్తగా వేస్తున్న విద్యుత్ లైన్ల నిర్మాణ పనులపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. విద్యుత్ స్తంభాల ఏర్పాటు పనులు నాసిరికంగా ఉన్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. రోడ్డు పక్కనే కొత్తగా విద్యుత్ లైన్లు ఏర్పాటు చేస్తుండడంతో ఓ వైపు సంతోషం వ్యక్తం చేస్తూనే, వాటి నిర్మాణం పై పలు అనుమాణాలను వ్యక్తం చేస్తున్నారు. కరెంట్ పోల్ నాటేటప్పుడు వాటి క్రింద మరియు ప్రక్కల చుట్టూ గట్టిగా నేల ఉండేటట్లు చూడాలి. ఒక వేల మెత్తని నేల, ఉస్సి మట్టి ఉన్నచోట్ల అవసరమైతే కంకర బెడ్డింగ్ వేయాలి. కానీ ఇలాంటి జాగ్రత్తలు ఎక్కడా తీసుకున్నట్లు కనబడలేదు. మరోవైపు గోరంట్ల–కొడికొండ రోడ్డు పనులు చేసినప్పుడు రోడ్డు పక్కకు మెత్తని మట్టి పక్కకు తోచారు. ఆ మెత్తని నేలలోనే కొత్త స్థంబాలు నాటారు. కొద్దిపాటి వర్షానికే స్థంబాలు పక్కకు వాలిపోతున్నాయి. అంతేకాకుండా చెరువుల పక్కనే రోడ్లు ఉండడంతో



ఆయా ప్రాంతాల్లో శుద్ధ నేలలు ఏర్పడ్డాయి. ఆ నేలలు చాలా మెత్తగా ఉంటాయి. అలాంటి చోట్ల కరెంట్ ఫోల్స్ నాటడంతో తేమ తగిలిన వెంటనే వరిగిపోతున్నాయి. దీంతో స్థానిక రైతులు, వాహదారులు ఆందోళన చెందుతున్నారు. రోడ్డు పక్కనే విద్యుత్ లైన్ల నిర్మాణం చేస్తుండడంతో కరెంట్ సరఫరా అనంతరం రోడ్డువైపుకు పడతా యోమోనని వాహనదారులు బిక్కుబిక్కుమంటు న్నారు. అంతేకాకుండా ఎక్కడో ఒక చోట నిరంతరం సమస్య వచ్చి విద్యుత్ సరఫరాకు అం తరాయం ఏర్పడుతుందోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. మరోవైపు మండలంలో రెగ్యులర్ ఏఈ లేకపోవడంతో అధికారుల పర్యవేక్షణ కొరవడిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్ప టికైనా అటు అధికారులు, ఇటు కాంట్రాక్టర్లు స్థానిక సమస్యను గుర్తించి విద్యుత్ లైన్ల నిర్మా ణంలో జాగ్రత్తలు తీసుకోవాలని స్థానికులు కోరు తున్నారు. నిర్మాణం పనులు పది కాలాలపాటు మన్నిక ఉండేటట్లు చూడాలని కోరుతున్నారు.

## ఈ పొలం పిలుస్తుంది కార్యక్రమం

– మండల వ్యవసాయ అధికారి వెంకటరమణ చారి

**అమడగూరు, సెప్టెంబర్ 24 మనంన్యూస్ :** మండల కేంద్రమైన అమడగూరుతో పాటు పేరం వాండ్ల పల్లి మంగళవారం వ్యవసాయ అధికారి వెంకటరమణాచారి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని పొలం పిలుస్తోంది కార్యక్ర మాన్ని నిర్వహిం చారు. పంట సాగు చేసే సమయంలో విత్తన శుద్ధి చేయడం వల్ల తెగుళ్ల నివారిం చవచ్చు అన్నారు. తక్కువ సమయంలో పంట సాగు చేసి అధిక దిగుబడి ఎలా సాధించవచ్చును వివరిం చారు. రైతులకు పంట యాజమాన్య పద్ధతులు, నీటి వినియోగం, సస్యరక్షణ, నూతన వంగడాలపై తెలియజేశారు. పంటలకు సోకే వ్యాధులు, తెగుళ్ల పట్ల ఎప్పటికప్పుడు జాగ్రత్తలు పాటిస్తూ వ్యవసాయ అధికారుల సలహాలు పాటించాలని తెలిపారు. తద్వారా రైతులు పంటలు నష్టపోం న్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీయన్ఎఫ్, ఆర్ వై ఎస్ ఎస్ రవీంద్రారెడ్డి, దామోదర్ రెడ్డి, విహెచ్ఏ పవన్ కళ్యాణ్, రైతులు పాల్గొన్నారు.



# మల్లాపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సైకిల్, యూనిఫామ్ పంపిణీ

– విద్యార్థులు బాగా చదివి పాఠశాలకు ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలి – రాష్ట్ర మంత్రి సవితమ్మ





**గోరంట్ల సెప్టెంబర్ 24 మనం న్యూస్ :** సుదూర ప్రాంతాల నుండి నడుచుకుంటూ వచ్చి విద్య నభ్యసిస్తున్న విద్యార్థుల కోసం గోరంట్ల మండల పరిధిలోని మల్లాపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం తెలుగుదేశం పార్టీ నాయకులు ఉచితంగా సైకిల్ యూని ఫారాలను అందజేసి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సైకిల్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం రాష్ట్ర మంత్రిని సాదరంగా స్వాగతం పలుకుతూ పూలమాలలతో సత్కరిస్తూ సెలవులతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేయాలని, అదేవిధంగ పాఠశాలలో ఉన్న మరుగుదొడ్ల పై విద్యుత్ లైన్ తొలగించి, కొంచెం మార్పు చేయించాలని రాష్ట్ర మంత్రి సవితమ్మకు విన్నవించారు. ఇదే సందర్భంలో మంత్రి సవితమ్మ అక్కడే ఉన్న విద్యుత్ అధికారులను పిలిపించి ఈ సమస్యను పరిష్కరించాలని తెలిపారు. తదనంతరం మల్లాపల్లి పంచాయతీ కి మైనార్టీ నేత మహమ్మద్, పెయ్యాల వెంకటరెడ్డి, రిటైర్డ్ టీచర్ నారాయణస్వామి,గుడిసె నరేష్ యాదవ్ లు సొంత డబ్బుతో సమకూర్చిన 22 సైకిళ్లను విద్యార్థులకు రాష్ట్ర మంత్రి సవితన్న చేతుల మీదుగా అందజేశారు. అదే విధంగా దేవా శేషు,దేవానరేష్,దేవా నరేంద్ర వారి సహకారం తో 140 మంది విద్యార్థులకు ఏకరూప దుస్తులను( స్కూల్ యూనిఫారాలను) మంత్రి సవితమ్మ చేతుల మీదుగా పంపిణీ చేశారు. సైకిళ్లు మరియు యూనిఫామ్ అందజేసిన దాతలను మంత్రి సవితమ్మ అభినందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి సవితమ్మ మాట్లాడుతూ విరాళా దాతలను రాష్ట్ర మంత్రి అభినందిస్తూ.. విరాళ దాతలను



ఆదర్శంగా తీసుకుని కొంతమంది విరాళా దాతలు ఇలాంటి సహాయ సహకారాలకుముందుకు వస్తారని, అదేవిధంగా విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకొని, విద్యను అభ్యసించి పాఠశాలకు, ఉపాధ్యాయులకు, విరాళ దాతలకు మంచి పేరు తేవాలని, మండలంలోని మొదటి స్థానాన్ని తేవాలని,విద్యార్థుల కోసం మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఎన్ని రాష్ట్రం ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా పాఠశాలలకు అన్ని వసతులు ప్రభుత్వం చేకూర్చిందని, అదేవిధంగా పాఠశాల వాతావరణంలో పర్యావరణాన్ని కూడా రక్షించుకోవాలని, ప్రతి ఒక్కరూ చెట్లను నాటి సంరక్షించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని రాష్ట్ర మంత్రి తెలిపారు. ఈ సందర్భంలోనే పాట చాలా ఆవరణలో చెట్లను నాటారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి గోపాల్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మరియు అధ్యాపక బృందం, విద్యార్థులు, తెలుగుదేశం , జనసేన, బీజేపీ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# రైతన్నల మేలుకోసమే పొలం పిలుస్తోంది



**మడకశిర, సెప్టెంబర్ 24,మనంన్యూస్:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహి స్తున్న పొలం పిలుస్తోంది కార్యక్రమం రైతులు బాగోగుల కోసమేనని మండల వ్యవసాయశాఖ అధికారి వడ్డే తిమ్మప్ప తెలిపారు. మడకశిర మండల పరిధిలోని సీ.కొడిగేపల్లి, బుల్లసముద్ర గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ దీనిలో భాగంగానే వేరుశనగ, కంది,మొక్కజొన్న పంట పొలాలను పరిశీలించామన్నారు. వర్షాబావ పరిస్థితుల వలన ఎక్కడైనా వేరుసెనగ ఎండుతుంటే ఒక ఎకరా వేరుశనగకు ఒక కేజీ 19-19-19 ( నీటిలో కరిగే ఎరువు)నో 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసుకుంటే పది రోజుల వరకు వర్షాభావపరిస్థితులనుతట్టుకుంటుందనిఆయనతెలియజేశారు. కంది పూత, పిందే దశలో ఉందన్నారు. శనగపచ్చ పురుగు గుడ్డుదశలో ఉంటే ఎకరాకు 500 ఎంఎల్ వేప నూనె పిచికారి చేసుకోవాలన్నారు. సెరికల్చర్ అధికారి ప్రతాప్‌నాయక్,రైతుసేవకేంద్రం సిబ్బంది, రెండు గ్రామ రైతులు పాల్గొన్నారు.



# నామినేటెడ్ డైరెక్టర్ పోస్ట్‌లో అనంత నగరానికి అవకాశం

పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్‌గా టిఎన్టియుసి జిల్లా అధ్యక్షుడు పోతుల లక్ష్మీనరసింహులు

**అనంతపురం సెప్టెంబర్ 24 మనంన్యూస్ :** నామినేటెడ్ పోస్టుల్లో కూటమి ప్రభుత్వం సమతూకం పాటించింది. సామాన్య కార్యకర్తలకు, పార్టీ కేడర్ కు ప్రాధాన్యం ఇస్తూనే బీసీ, ఎస్సీ, ఎస్టీ లకు అగ్ర తాంబూలం అందించింది. వెరసి తొలి విడత నామినేటెడ్ పదవుల్లో సామాజిక సమతూకం పాటించింది. పార్టీ కోసం క్షేత్ర స్థాయిలో కష్టపడిన సామాన్య కార్యకర్తలకు ముఖ్యమంత్రి చంద్రబాబు పదవులు కట్టబెట్టారు. అనంతపురం నగరానికి చెందిన టిఎన్టియుసి జిల్లా అధ్యక్షుడు పోతుల లక్ష్మీ నరసింహులును పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ గా రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. అనంతపురం నగరానికి చెందిన పోతుల లక్ష్మీనరసింహులు బీఏ, బీఈడీ పూర్తి చేశారు. 2019వ సంవత్సరం జనవరి 8న తెలుగుదేశం పార్టీలో చేరారు. తెలుగు దేశం పార్టీ నగర సమన్వయ కమిటీ సభ్యుడిగా, అనంతపురం నగర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శిగా, అధ్యక్షుడిగా, తెలుగుదేశం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రియల్ టైం స్ట్రాటజీ పార్లమెంట్ కోఆర్డినేటర్‌గాపార్టీతనకు అందించిన బాధ్యతలను సమర్థవం తంగా నిర్వహించారు. ప్రస్తుతం టిఎన్టియుసి జిల్లా అధ్యక్షుడిగా పోతుల నరసింహులు పార్టీ బాధ్యత నిర్వహిస్తున్నారు. వైసిపి పాలనలో ప్రజా పోరాటాలను చేపట్టారు. తెలుగుదేశం పార్టీ పిలుపునిచ్చిన ప్రతి కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించారు. 2024 లో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గెలుపులో కీలకంగా వ్యవహరించారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం నేడు విడుదల చేసిన నామినేటెడ్ పోస్టులలో అనంతపురం నగరానికి చెందిన ఓపోతుల లక్ష్మీ నరసింహులును పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ గా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



నియమించారు. తొలి విడత నామినేటెడ్ పదవులను ప్రకటించిన ఎన్‌డి ఏ కూటమి ప్రభుత్వంలో తనకు ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యా శాఖా మంత్రి నారా లోకేష్, రాష్ట ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌కి పోతుల లక్ష్మీ నరసింహులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఏపీ సీడ్స్ డెవలప్ మెంట్ డైరెక్టర్‌గా కాటమయ్య



**ధర్మవరం సెప్టెంబర్ 24 మనంన్యూస్ :** ధర్మవరం పట్టణానికి చెందిన రాష్ట్ర టీడీపీ కార్యదర్శి కమతం కాటమయ్యకు రాష్ట్ర ఏపీ సీడ్స్ కార్పొరేషన్ డైరెక్టర్ పదవి లభించింది. బీసీ కురబ సామాజిక వర్గానికి చెందిన కాటమయ్య తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ అభివృద్ధికి విజయానికి కృషి చేస్తున్నారు. అతడి సేవలను గుర్తించిన తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అతడిని ఏ.పి.సీడ్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమించడం జరిగింది. కాగా కాటమయ్యకు పదవి లభించడం పట్ల ధర్మవరం టీడీపీ నాయకులు కత్తుల బాబ్జి హర్షం ప్రకటిస్తూ ఆయనకు శాలువా కప్పి మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాటమయ్య రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలియజేసారు.

# దేవాలయ స్థలంలో నివసిస్తున్న వారికి న్యాయం చేయండి

దేవాదాయ కమిషనర్‌ను కోరిన మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి

**అనంతపురం సెప్టెంబర్ 24 మనం న్యూస్ ప్రతినిధి :** అనంతపురం పాతూరు చెన్నకేశవస్వామి దేవాలయ మాన్యంలో దశాబ్దాలనుండి నివసిస్తున్న వారికి న్యాయం చేయాలని తెలుగుదేశం నేత మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి సంబంధిత అధికారులను కోరారు. మంగళవారం ఆయన దేవాదాయ శాఖ కార్యాలయానికి బాధిత ప్రజలతో కలసి వెళ్లి దేవాదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణతో చర్చించారు. వివరాల్లోకి వెళితే... అనంతపురం నగరంలోని పాత ఊరు చెన్నకేశవ స్వామి దేవాలయం భూముల్లో అంబారపు వీధికి చెందిన సర్వే నంబర్ 230 క్రింద 82 ప్లాట్లలో పేదలు నివసిస్తున్నారు. అలాగే సర్వేనెంబర్ 2097-6 క్రింద నీరు గంటి వీధిలో 44 ప్లాట్లలోనూ,అదే వీధిలో సర్వేనెంబర్ 2081- 9 క్రింద 52 ప్లాట్లలోనూ, తారకరామా నగర్‌లో సర్వేనెంబర్ 178-2, క్రింద 152 ప్లాట్ల లో నివసిస్తున్నారు. ఈ విదంగా చెన్నకేశవ స్వామి మాన్యంలో మొత్తం 400 కుటుంబాలకు పైగావందల సంవత్సరాలుగా స్థిర నివాసం ఏర్పరచుకుని పేదలు నివసిస్తున్నారు. అయితే గతంలో ఎన్నడూ లేనివిదంగా ఇటీవల దేవాదాయ అధికారులు సర్వే చేసి తమ శాఖకు చెందిన స్థలాలు ఖాళీ చేయాలని ఒత్తిడి చేశారు. దీనితో బాధిత



ప్రజలు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అర్జీలు సమర్పించారు. వారి ఫిర్యాదులను స్వీకరించిన తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి దేవాలయ కమిషనర్ వద్దకు బాధిత ప్రజలను తీసుకెళ్లారు.. వారి బాధలు విన్న కమిషనర్ సత్యనారాయణ ఈ సమస్యను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిల దృష్టికి తీసుకెళ్లి శాశ్వత పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి దేవర్ల మురళి, క్లస్టర్ ఇంచార్జ్ గోపాల్ గౌడ్,శేఖర్ నాయుడు, అంబారి వీధికి చెందిన విజయ్‌కుమార్,బోయమంజు,రాంబాబు, వడ్డే మురళి తదితరులు పాల్గొన్నారు.

# అమరాపురం ఇంచార్జీ ఎంపిడిఓగా రామారావు

**అమరాపురం, సెప్టెంబర్ 24,మనంన్యూస్:** అమరాపురం ఇంచార్జీ ఎంపిడిఓగా గుడిబండ ఎంపిడిఓ రామారావుకు ప్రభుత్వం అదనపు బాధ్యతలను అప్పగించడంతో ఆయన రేపో మాపో అమరాపురం ఇంచార్జీ ఎంపిడిఓగా బాధ్యతలు చేపట్టానున్నట్లు తెల్సింది. ఇక్కడ రెగ్యులర్ ఎంపిడిఓగా పనిచేస్తున్న మునిస్వామి ఇదే జూన్ మాసంలో పదవి విరమణ పొందారు. దింతో మండల పరిషత్ కార్యాలయంలో ఏఓగా ఉంటున్న ఎ. భాస్కర్ కు ప్రభుత్వం ఇంచార్జీ



బాధ్యతలను అప్పగించింది. భాస్కర్ తన కాల పరిమితి 5సంవత్సరాలు పూర్తి కావడంతో నిబంధనల మేరకు బదలి కావడంతో ఇక్కడికి ఇంచార్జీ ఎంపిడిఓగా రామారావు(గుడిబండ), ప్రభుత్వం ఉత్తర్వులు జారిచేసింది. ఈయన గతంలో ఇక్కడ ఇంచార్జీ ఎంపిడిఓగా విధులు నిర్వహించిన విషయం తెల్సిందే.

# గుడి స్థలాన్ని ఆక్రమించారు

**- కాపాడాలని ధర్మకర్తలు వేడికోలు**



**అనంతపురం, సెప్టెంబర్ 24 మనంన్యూస్** : రూరల్ మండలం రాజీవ్ కాలనీసమీపంలోకాసినాయన,బోయకొండ గంగమ్మ, శ్రీమనారయణ స్వామి, ఉభయాంజనేయస్వామి, రామ్లాలయం, సాయిబాబ దేవాలయాల స్థలాలను కొంత మంది దౌర్జన్యంగా ఆక్రమించారని కాపాడాలని ధర్మకర్తలు కోరారు. మంగళవారంస్థానికప్రెస్‌క్లబ్‌లోధర్మకర్తలునాగేంద్రఆచారి, కె. లక్ష్మీనారాయణ, హెచ్ ఓబిలేసు, చెన్నంపల్లి ఓబిలేసు, కె. ఆదినారాయణ, విశ్వనాథ్ గౌడ్ లు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత15సంవత్సరాలుగాదేవాలయాలునిర్మించుకునిసేవలుచేసుకుంటు న్నామని తెలిపారు. గతంలో కొంత కాలం అన్న ధాన కార్యక్రమం కూడా నిర్వహించా మన్నారు. ఇటీవలకొంతమందిదౌర్జన్యంగాఆక్రమించారని వాపో యారు. భూ కబ్జాదారులనురక్షించారలనికోరారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్ , ఎస్పీలకు ఫిర్యాదు కూడా చేశామన్నారు. అధికారులు దేవాలయ స్థలాన్ని కాపాడారలని కోరారు.

## క్రీడా కారులను ప్రోత్సహిస్తే దేశానికి పేరు తెస్తారు

**హాకీ కిట్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు**



**కళ్యాణదుర్గం సెప్టెంబర్ 24 మనంన్యూస్ :** కళ్యాణ దుర్గం పట్టణం కరణం చిక్కప్ప పాఠశాల విద్యార్థులకు గ్రీన్ కో సంస్థ వారు క్రీడాకారుల కోసం అందజేసిన కిట్లను ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పాఠశాలలోని క్రీడాకారులకు పంపిణీ చేశారు ఎవరు సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మాట్లాడుతూ మన కళ్యాణదుర్గం నియోజకవర్గంలో క్రీడల్లో మంచినైపుణ్యం కలిగిన యువత ఉందని అందుకు దాతలు ముందుకు వస్తే మరింతమెరుగైనప్రదర్శనచేయడానికిఅవకాశం ఉంటుందన్నారు కరణంచి క్కప్పపాఠశాలలోబాలురుబాలికలకు టాయిలెట్లు తాగునీటి కోసం కుళాయిలు అందుకుఅవసరమైనబోరునుకూడాగ్రీన్ కో కంపెనీ వారు ఏర్పాటు చేయాలనీ కోరగాతమకంపెనీయజమానులతోమాట్లాడి ఏర్పాటు చేస్తామని చెప్పారన్నారు

## దేవా నరసింహప్ప నివాసంలో తేనెటి విందులో పాల్గొన్న ఎంపీ బికె పార్థసారధి

**గోరంట్ల సెప్టెంబర్ 24 మనంన్యూస్** : గోరంట్ల మండలం మల్లా పల్లి గ్రామపంచాయతీ కొత్తపల్లి గ్రామం జిల్లా కార్యదర్శి దేవా నరసింహప్ప నివాసంలో తేనెటీ విందులో హిందూపురం పార్లమెంటు యం పి బి.కె.పార్థ సారథి మండల టిడిపి నాయకులతో కలసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మండల వ్యాప్తంగా మండల భారీగా తరలివచ్చిన తెలుగుదేశం, జనసేన ,బిజెపి పార్టీ, నాయకులు హాజరయ్యారు. అనంతరం ఎంపీ బికె పార్థసారథి కార్యకర్తలతో మండలసమస్యలపై చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నిమ్మలయవశేఖర్, అశ్వర్థరెడ్డి, కమలాకర్, బేళ్లాల చెరువు చంద్ర, నీలకంఠారెడ్డి, వారితో పాటు స్థానిక నాయకులు ఫిరోజ్ భాషా ,పి శ్రీధర్, రామాంజనేయరెడ్డి, గంగిరెడ్డి ,అంగడి, గంగిరెడ్డి, నాగేంద్ర, పెద్ద ఎత్తున తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఎన్.ఎస్.ఎస్ దినోత్సవం



**ధర్మవరం సెప్టెంబర్ 24 మనంన్యూస్ :** పట్టణంలోని కే.హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఎన్.ఎస్.ఎస్. దినోత్సవం జరిగింది. ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ బి. గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన కార్యక్రమం ఘనంగా జరిగింది. అనంతపురం ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా. ఏ.సి.ఆర్. దివాకర్ రెడ్డి, మడక శిర రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఆర్.సుబ్బయ్య లు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యా ర్థులను ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూఎన్ ఎస్ ఎస్ లో చేరి సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రతి విద్యార్థి జీవితానికి బంగారు భవిష్యత్తుకు పునాదులు వేస్తుందన్నారు. విద్యార్థుల్లో సేవా గుణం పెంపోదుతుందన్నారు. సమాజంలో ఐక్యతను ఏర్పర్చి, మనదేశ సంస్కృతి, ఆచార సంప్రదా యాలు, దేశ గొప్పతనం,ఒక గౌరవప్రదమైన పౌరుడుగా మనల్ని తీర్చి దిద్దుతుందన్నారు. మానవ సేవయే మాధవసేవగా భావించి అందరం సేవా కార్యక్ర మాలు అవలంభించాల న్నారు. భారత ప్రభుత్వం - "స్వచ్ఛత హి సేవా ప్రచార కార్యక్రమం "లో భాగంగా "స్వభావ స్వచ్ఛత, సంస్కార స్వచ్ఛత" కార్యక్రమాల ద్వారా సమాజానికి విద్యార్థులు దగ్గరయ్యేలా చర్యలు చేపట్టి అవకాశాలను కల్పిస్తోందని తెలియచేశారు. 2021-2024 విద్యా సంవత్సరం విద్యార్థులకు ఎన్ఎస్-ఎస్ సర్వీస్, ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఉత్తమ వాలంటీర్లకు జ్ఞాపికలు సర్టిఫికేట్లు అందచేసారు. ఉత్తమ వాలంటీర్‌గా, యమ్ ఎస్. ఉదయ్ కిరణ్, (బి.ఎ ). ఎస్. లోకేశ్వరి, (బిఎ )మూడవ ఉత్తమ వాలంటీర్‌గా కె.మధు సుధన్.(బి .కామ్ )మూడవ సంవత్సరం విద్యార్థులకు ప్రిన్సిపాల్ ధృవపత్రాలు అందజేసారు. అనంతరం కళాశాల ఆవరణ లో మొక్కలు నాటారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ త్రివేణి, బి. గోపాల్ నాయక్,ఎస్. షమీఉల్లా, ఎస్.చిట్టెమ్మ, ఎ. కిరణ్ కుమార్, ఎస్ .పావని, యం.భువనేశ్వరి, యం.పుష్పావతి, యం.సరస్వతి, బి. ఆనంద్, వి.హైమవతి, వై తాహిర్ అలీ, వెంకట లక్ష్మి ..తదితర అధ్యాపక, అధ్యాప కేతర బృందం , ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# జిఓఎం ఎస్ నెంబర్ 85ను వెంటనే రద్దు చేయాలి




**బుక్కరాయసముద్రం సెప్టెంబర్ 24, మనంన్యూస్ :** గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా విశిష్ట రీతిలో సేవలందిస్తున్న వైద్యుల జీవితాలతో ప్రభుత్వాలు చెలగాటమాడుతున్నాయని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న వైద్యులు తీవ్రస్థాయిలో ఆరోపించారు. వైద్యుల భవితను నేల కూల్చే జి ఓ ఎం ఎస్ నెంబర్ 85ను వెంటనే రద్దు చేయాలని వారి సందర్భంగా డిమాండ్ చేశారు. జిల్లావ్యాప్తంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో విధులు నిర్వర్తిస్తున్న వైద్యులు ప్రభుత్వం వెలువరించిన జీవో ఎంఎస్ నెంబర్ 85 ఉత్తర్వులను నిరసిస్తూ ఉద్యమిస్తున్నారు. జీవో ఎంఎస్ నెంబర్ 85 ద్వారా మారుమూల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఏజెన్సీ ప్రాంతాల్లో పని చేస్తున్న వైద్యులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని వారు విచారం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పని చేసే వైద్యుల సర్వీసు ఆధారితంగా పోస్ట్ గ్రాడ్యుయేషన్ (పీజీ)లో సీట్ల ప్రాధాన్యత ఉం టుంది. ఈ జీవో ద్వారా పీజీ సీట్లను పొం దడంలో అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసిన 3 సంవత్సరాల కాలానికి ఎటువంటి ప్రయోజనం ఉండదని నిర్లిప్తత వ్యక్తం చేశారు. ఈ జీవో వల్ల క్లినికల్ 30 శాతం ఉన్న రిజర్వేషన్ 15 శాతానికి తగ్గించడం జరిగింది. నాన్ క్లినికల్ 50 శాతం ఉన్నది, ప్రస్తుతం 30 శాతానికి తగ్గించారు. దీనివల్ల మారుమూల ప్రాంతాలలో పని చేయు చున్న వైద్యులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఉత్తర్వుల సంఖ్య 85 కొనసాగితే గ్రామీణ ప్రాంతాల్లో పనిచేయుటకు డాక్టర్లు భవిష్యత్తులో ఆసక్తి చూపరని ఆందోళన వ్యక్తంచేశారు. భవిష్యత్తులో స్పెషలిస్ట్ డాక్టర్ల కొరత ఏర్పడి ప్రజలకు ఇబ్బందులు కలుగుతాయన్నారు. ఈ జీవోను వెంటనే ప్రభుత్వం ఉపసంహరిం చుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేకపోతే తమ ఆందోళనలో తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

## లేఔట్‌లో ప్లాట్ల అమ్ముతున్న రియల్ వ్యాపారులకు ఓ అవకాశం చివరి అవకాశం కల్పిస్తున్నాం

**లేవుట్ల క్రమబద్ధీకరణకు త్వరపడండి..ఆలస్యం చేస్తే ఆశాభంగమే - కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్**



**కదిరి సెప్టెంబర్24 మనం న్యూస్:** కదిరి మున్సిపాలిటీ. పంచాయతీలలో ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూఅక్రమ లేఔట్‌లో వేసి అమాయక ప్రజలను మోసం చేస్తున్న రియల్ వ్యాపారులకు ఒక అవకాశం ఇస్తున్న దీనిని రియల్ ఎస్టేట్ వ్యాపారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. మంగళవారం తన స్వగృహంలో ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో రియల్ ఎస్టేట్ పేరుతో ప్రజలను మోసం చేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారులు వారి నుంచి మోస పోయిన ప్రజలు తమ దృష్టికి తీసుకువస్తే వారికి తగిన న్యాయం చేస్తామన్నారు. వెంచర్ల లో సరైన రోడ్డు సదుపాయాలు లేకుండా ఇష్టానుసారం అక్రమ క్రయవిక్రయాలు జరిపిన రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు ఎవరైనా ఎంతటి వారైనా సరే వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. అనధికార లేఔట్లను క్రమబద్ధీకరణకు రియల్ వ్యాపారులు ముందుకు వస్తే తనవంతుగా సహకరిస్తాం అని అన్నారు. ప్లాట్లు కొనుగోలు దారుల విజ్ఞప్తి అప్రూవల్ ఉన్న లేఔట్ లోనే ప్లాట్లు కొనుగోలు చేస్తే ఇటువంటి ఇబ్బందులుఉండకపోవడంతోపాటు, కదిరి మున్సిపాలిటీ ఆదాయానికి తమ వంతు సహాయ సహకారాలు అందించిన వారు అవుతారని ఆయన అన్నారు.

## బాత్రూంలో ఉన్న నిరుపేద కుటుంబానికి తక్షణ సహాయం

**- ఎమ్మెల్యే రాజు**



**మడకశిర, సెప్టెంబర్ 24,మనంన్యూస్:** మడకశిర మండలం ఎచ్ఆర్ హట్టి గ్రామంలో ఓ నిరుపేద కుటుంబం తమకు స్వంత ఇల్లులేకపోవడంతో గత 7సంవత్సరాలుగా బాత్ రూంలో ఓ చిన్నగదుల్లో నివాసం ఉంటున్న అసలైన సమాచారాన్ని పలువురు ఎమ్మెల్యే ఎంఎస్ రాజు దృష్టికి తీసుకొచ్చి వివరించగా తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే రాజు తనవంతు బాధ్యతగా తక్షణ సహాయంగా రూ 20వేలు నగదు అందించి మరొక్కసారి ప్రజల మన్ననలు అందుకున్నారు. అక్కడికే ఆగకుండా నిరుపేద కుటుంబానికి గృహ నిర్మాణం చేపట్టే దాకా అద్దె ఇంట్లో ఉండమని ఆద్దె డబ్బులు నేనే చెల్లిస్తానని మాట ఇవ్వడంతో ఆ నిరుపేద కుటుంబంలో ఆనందానికి అవదులే లేకపోయింది. ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ తో చరవాణిలో మాట్లాడి వెంటనే ఆ నిరుపేద కుటుంబానికి ఇల్లు మం జూరు చేయాలని ఫోన్లో కోరారు. ఎమ్మెల్యే రాజుతో ఆ పేద కుటుంబం తమ గోడును విన్నవించడంతో ఆయన చెలించిపోయి కొత్తగా ప్రభుత్వ ఇల్లు మంజూరు చేస్తామని భరోసా ఇవ్వడంతో ఆ పేద కుటుంబ సభ్యులు మనసున్న మా రాజు అంటూ ఎమ్మెల్యే కు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్ర మంలో తెలుగుదేశం పార్టీ యువనాయకుడుటిడిపల్లి మంజునాథ్ గౌడ్, టిడిపి రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి కెఎన్ పల్లి సురేష్, స్థానిక నాయకులు,

# శ్రీ రాముడి రథం దగ్ధం... నిష్పక్షపాతంగా విచారణ జరపాలి



## జిల్లా కలెక్టర్, ఎస్పీలకు విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే కాలవ

**కనేకల్ సెప్టెంబర్ 24 మనం న్యూస్ :** మండల పరిధిలోని హనకనహాల్ గ్రామంలోని శ్రీరామ, ఆంజనేయ స్వాముల ఆలయం వద్దనున్న శ్రీరాముడి రథానికి ఎవరో గుర్తు తెలియని దుండగులు సోమవారం అర్ధరాత్రి సమయంలో రథానికి నిప్పు పెట్టారు. దీన్ని గమనించిన ప్రజలు మంటలను ఆర్పే ప్రయత్నంలో రథం ముందు భాగం దాదాపు మంటలు దగ్ధమైంది. ఈ ఘటనపై అధికారులు మంగళవారం క్షేత్ర స్థాయిలో సందర్శించి ఘటన స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతపురం జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, జిల్లా ఎస్పీ జగదీష్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సందర్శించి ఘటన స్థలంపై స్థానికుల నుండి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు మీడియాతో మాట్లాడుతూ శ్రీరాముడి రథానికి నిప్పు అంటించడం చాలా బాధాకరమైన విషయమని పేర్కొన్నారు. గత అర్ధరాత్రి సమయంలో ఎవరో గుర్తి తెలియని వ్యక్తులు రథాన్ని దహనం చేసే ప్రయత్నం చేశారు. ఈ నేపథ్యంలో రథం కొంత భాగం కాలిపోయింది. ఈ రథాన్ని గ్రామానికి చెందిన ప్రైవేట్ వ్యక్తులు చేయించారు. ఈ రతాన్ని శ్రీరామనవమి వేడుకలలో భాగంగా ఈ గ్రామంలో ఘనంగా రథోత్సవంలో స్వామి వారి విగ్రహాలను ఊరేగింపు చేయాలనే సంకల్పంతో చేయించిన రథం. ఇలాంటి రతాన్ని ఎవరో గుర్తు తెలియని దుండగులు ఇలాంటి ఘటనకు పాల్పడడం చాలా బాధాకరమైన విషయం అన్నారు. ఈ దగ్ధంలో రాజకీయ కోణాలు లేవు, వ్యక్తిగత కక్ష్య తోనే జరిగి ఉంటుందని ప్రాథమికంగా అందుతున్న సమాచారం ఆధారంగా తెలుస్తోంది. కాబట్టి జిల్లా కలెక్టర్, ఎస్పీ ఈ ఘటనను లోతుగా నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని విజ్ఞప్తి చేశారు. దోషులు ఎంతటి వారినైనా కఠినంగా దండించే విధంగా చూడాలని వారిని కోరినట్టు తెలిపారు. ముఖ్యంగా సీఎం చంద్రబాబు నాయుడు ఈ విషయంచాలాసీరియస్‌గా తీసుకున్నారు మంగళవారం ఉదయం నుండే ముఖ్యమంత్రి కార్యాలయం, ఎండోమెంట్ కమిషనర్ సత్యనారాయణ ఫోన్ కాల్ సమాచారాన్ని తెలుసుకున్నారని తెలిపారు. ఈ దురాఘాతానికి పాల్పడిన వారు ఎవరైనా సరే రామ భక్తుల మనోభావాలను దెబ్బ తీసిన వాళ్లే అవుతారు. రథం చేయించిన వారు ఒకే కుటుంబానికి చెందినవారు. అయినా ఇది ప్రజల ఆస్తి, దేవుడి సొత్తు, భక్తుల మనోభావాలకు సంబంధించిన అంశం. కాబట్టి ఈ రథానికి నష్టం కలిగించే హక్కు ఎవరికీ లేదని, అట్లా కలిగించిన వాళ్లు చట్ట ప్రకారం శిక్ష అర్హులు అవుతారు. ఇప్పటికే ఈ రాష్ట్రంలో దేవదేవుడు కలియుగ దేవుడు వెంకటేశ్వర వాడుతున్న కల్తీ నెయ్యిపై అనేక వివాదాలపై ప్రపంచవ్యాప్తంగా చర్చిని అంశంగా మారింది. కోట్లాదిమంది మనోభావాలను దెబ్బతీసింది. ఇలాంటి సందర్భంలో రాయదుర్గంలో ఈ ఘటన భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఈ సంఘటన జరగడం, కచ్చితంగా దోషులను వెనువెంటనే పట్టుకుని వాళ్లకు కట్టిన దండన పడే విధంగా ప్రభుత్వం ముమ్మరంగా చర్యలు తీసుకుంటుందని భక్తులకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఇందులో రాజకీయ ఒత్తిడి అసలు లేదని సమాచారం. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ లాలెప్ప, ఆనంద్ రాజ్, ఎస్.కె మల్లికార్జున, నాగార్జున, విజయ్, అంజి బాబు హనకన హాల్, తెదేపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బాల్య వివాహాల పైన అవగాహన



**అనంతపురం సెప్టెంబర్ 24 మనంన్యూస్ :** నగరంలో రామ్ నగర్ సబ్ రిజిస్టర్ ఆఫీస్ పక్కన ఉన్న బిసి బాలికల కళాశాల హాస్టల్లో మంగళవారం సాయంత్రం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పౌష్టికాహార మహెూత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ పిడి బి.ఎన్ శ్రీదేవి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని బాల్యంలోనే వివాహాలు చేసుకోకుండా, బాగా చదువుకొని ఉన్నత స్థానాలుకు చేరుకున్న తర్వాత వివాహాలు చేసుకోవాలన్నారు. బాల్యంలో వివాహాలు చేసుకోవడం వలన తల్లితోపాటు బిడ్డకు కూడా అనేక సమస్యలు ఎదురవుతాయన్నారు. అదేవిధంగా బాలికల చట్టాల పైన అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రభుత్వ హాస్టల్ లో స్ మంచి నాణ్యమైన పౌష్టికా హారం అందిస్తున్నారని, సమయాన్ని వృధా చేయకుండా బాగా చదువుకోవాలని విద్యార్థినీలకు సూచించారు. మనతోపాటు మన చుట్టుపక్కల పరిసరాలు కూడా శుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. అనంతరం దాతల సహకారంతో మినీ గ్రంథాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ నోడల్ ఆఫీసర్ వనజాక్షి, సిడిపిఓలు భారతి, లలిత, తాడిపత్రి ఏబిసి డబ్ల్యూఓ రంగమ్మ, అనంతపురం ఏబిసి డబ్ల్యూఓ సుభాషిని, వార్డెన్ రాజేశ్వరి, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# తనకల్లు నూతన ఎస్సైగా గోపి బాధ్యతలు స్వీకరణ



**కదిరి సెప్టెంబర్ 24 మనంన్యూస్:** తనకల్లు నూతన ఎస్సైగా గోపి మంగళవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగాఆయనమాట్లాడుతూ మండలంలో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ ధరణి బాబు విఆర్ కు వెళ్లడంతో లేపాక్షి ఎస్సైగా పనిచేస్తున్నగోపితనకల్లుకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై కి సిబ్బంది మండలంలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు శుభాకాంక్షలు తెలిపారు

# లోలూరు గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తా





ప్రభుత్వం విజయాలపై నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే బండారు శ్రావణి మాట్లాడుతూ లోలూరు గ్రామాన్ని అభివృద్ధి అభివృద్ధి బాటలో నడిపిస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమం కోసమే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలన కొనసాగుతుందని గుర్తు చేశారు. 15 సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా పని చేసిన అనుభవం ఉన్న వ్యక్తి చంద్రబాబు నాయుడు అని పేర్కొన్నారు. గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు జరిగిన అభివృద్ధి పనులే గ్రామాలలో దర్శనమిస్తున్నాయని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు. నియోజకవర్గంలోని గ్రామాలలో సిసి రోడ్లు తాగునీటి కొళాయిలు వేయించడం జరిగిందని పేర్కొన్నారు. ఎన్నికల ముందు మేనిఫెస్టోలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను దశలవారీగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని గుర్తు చేశారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రంలో ఒక్క ఉపాధ్యాయ పోస్టు కూడా భర్తీ చేసిన దాఖలాలు లేవన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మొట్టమొదట సంతకాన్ని మెగా డీఎస్సీ భర్తీపై చేయడం జరిగిందని గుర్తు చేశారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి అన వంద రోజుల పాలనపై కరపత్రాలను పంపిణీ చేశారు. గత వైసీపీ హయాంలో సమస్యలు చెప్పుకునేందుకు ప్రజాప్రతినిధులు రాని పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం 100 రోజుల్లోనే అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసి చూపడంతో ప్రజలే పరిపాలనకు "ఇది మంచి ప్రభుత్వం" అని పిలచటాన్నే ప్రభుత్వ పెద్దలు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బండి కొండయ్య, అనంతనేని చౌదరి, మాజీ డీలర్ ఓబులేసు నాయుడు , డీలర్ నారాయణస్వామి, రమణ, మాజీ జెడ్పిటిసి శాలని చిదంబర దొర చల్లా నాగరాజ,గోపాల్, బండారు కుళ్లాయప్ప చిన్నాలాపురం సుధాకర్ , పట్నం నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా



**పుట్టపర్తి,సెప్టెంబర్ 24 మనంన్యూస్ :** రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వంద రోజులపాలనలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలనుతుంగలోతొక్కిసూపర్ సిక్స్ పథకాలనుఅమలుపరచకుండా కాలయాపన చేస్తున్నందుకు నిరసనగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కమిటీ నిర్ణయం మేరకు పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల రెడ్డి ఆదేశాలమేరకునేడు(బుధవారం)రాష్ట్ర ఉపాధ్యాక్షుడు కోటాసత్యంజిల్లాడిసిసి ఎమ్‌హెచ్ ఇనాయతుల్లా అధ్యక్షతన బుధవారం ఉదయం 10 గంటలకు జిల్లా కేంద్రమైన పుట్టపర్తి కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు ఎస్సీ డిపార్ట్మెంట్ జిల్లా చైర్మన్ కదిరప్ప ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ శ్రేణులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొనిదిగ్విజయంచేయాలనిఎస్సీ డిపార్ట్మెంట్ జిల్లా చైర్మన్ కదిరప్ప తెలిపారు

# మాది మాటల ప్రభుత్వం కాదు...చేతల ప్రభుత్వం..



## వంద రోజుల్లో మేమేంటో చూపించాం..అనంత ఎమ్మెల్యే దగ్గుపాటి

**అనంతపురం సెప్టెంబర్ 24 మనంన్యూస్ ప్రతినిధి :** మాది మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని, అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే మేమేంటో చూపించామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ అన్నారు. మంగళవారం ఆయన నగరంలోని లక్ష్మీ నగర్ లో ఇది మంచి ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటికి టిడిపి శ్రేణులు ఘన స్వాగతం పలికారు. లక్ష్మీనగర్ లో ఇంటింటికీ వెళ్లి వంద రోజుల్లో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ఇదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రంలో ఎటువంటి అభివృద్ధి జరుగలేదన్నారు. కనీసం ఖాళీగా ఉన్న పోస్టులు కూడా భర్తీ చేయలేదన్నారు. తమ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే 16 వేలకు పైగా టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీ విడుదల చేయడం జరిగిందన్నారు. సామాజిక భద్రత పింఛన్ మొత్తాలు పెంచామన్నారు. ప్రజల కోసం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశామన్నారు. గతంలో తమ ప్రభుత్వం స్థాపించిన అన్నా క్యాంటిన్లను వైసిపి ప్రభుత్వం రద్దు చేసిందని తమ తెలుగుదేశం కూటమి అధికారంలోకి రాగానే తిరిగి అన్నా క్యాంటిన్లు తెరవడం జరిగిందన్నారు. అనంతపురం నగరాభివృద్ధికి తాము స్పష్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామన్నారు. తాను కార్యకర్తలకు, ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటానని,ఎవరికి ఏ సమస్య వచ్చినా దగ్గుపాటి కార్యాలయం తలుపులు తెరిచే ఉంటుందన్నారు. నియోజకవర్గం అభివృద్ధి విషయంలో తాను పార్టీలు, వర్గాలు చూడనన్నారు.



# ఉరి వేసుకుని వ్యక్తి మృతి

**డి హిరేహాల్ సెప్టెంబర్ 24 మనంన్యూస్** : ఉరి వేసుకుని వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఎస్సై తెలిపిన వివరాలు ఇలా మండల పరిధిలోని మడేనహళ్లి గ్రామానికి చెందిన బొగ్గుల లింగప్ప వయసు 32 సం/ బుధవారం ఉదయం 8 .30గంటల సమయంలో ఇంట్లో ఉన్న హు కికి ఉరి వేసుకున్నాడు. గమనించిన చుట్టు ప్రక్కల వారు లింగప్పను ఉరి తాడు నిండి కిందకి దించగా అప్పటికే మరణించాడని గమనించారు. భార్య,ముగ్గురు సంతానం, భార్య వేరేగా నివసిస్తుందని,ఆమె పుట్టినిల్లు కర్ణాటక రాష్ట్రం రాజాపురం లో నివాసం,మృతుడు తల్లిదండ్రులు తన చిన్న కూతురి వద్దంటున్నారు,మృతుడు ఒక్కడే ఒంటరిగా నివసిస్తున్నాడని ఎస్సై తెలియజేశారు. మంగళవారం ఉదయం 8 .30గంటలకు మధ్యలో ఉరివేసుకొని చనిపోయాడని చుట్టుపక్కల వారు గమనించి మృతుని తల్లి మారెక్క ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి తెలిపారు.